జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 06, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# ‘నారా’ నోట.. ‘మహానాడు’ మాట!

- ఎమ్మెల్యేలను సైరన్ వాడవద్దని హెచ్చరికలు
- సింప్లిసిటీ నేర్చుకోవాలని హితవు
- ఇసుక సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- ఇకపై సచివాలయంలోనే బట్వాడా చార్జీల విధానం
- ఎమ్మెల్యేల ఎస్కార్టు విధానంపై జూన్‌లో ‘మహానాడు’లో కథనం
- ఇసుకలో ట్రాన్స్‌పోర్టర్ల దోపిడీపై ‘మహానాడు’లో తాజా కథనం
- అన్ని లిక్కర్‌బ్రాండ్లు అందుబాటులోకి తెస్తామని బాబు వెల్లడి
- ఇంకా ‘జనంలో ఇంకా జే బ్రాండ్లు’ పేరుతో జులైలో ‘మహానాడు’లో కథనం
- కలెక్టర్-ఎస్పీల కాన్ఫరెన్సులో వాటినే ప్రస్తావించిన సీఎం చంద్రబాబునాయుడు

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తాజాగా నిర్వహించిన కలెక్టర్-ఎస్పీల కాన్ఫరెన్సులో, ‘మహానాడు’ ఈ-పేపర్‌లో వెలువరించిన కథనాల్లో మూడు ప్రధాన అంశాలను ప్రస్తావించారు. ఎమ్మెల్యేలు అనధికారికంగా ఎస్కార్టులు వాడకుంటూ, సైరన్ మోగించుకుంటూ వెళుతున్న వైనం.. ఉచిత ఇసుక విధానాన్ని ట్రాన్సుపోర్టర్లు తూట్లు పొడుస్తున్న దోపిడీ విధానంపై ‘మహానాడు’లో వచ్చిన వార్తా కథనాలను, చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో ప్రస్తావించడం విశేషం.

‘ఎమ్మెల్యేలకు ఎస్కార్టు ఎందుకు’ కథనంతో జూన్ 15న వెలువడ్డ వార్తా కథనంలో.. ఎమ్మెల్యేల శైలిపై ప్రజల్లో వస్తున్న విమర్శలను, ‘మహానాడు’ సవివరంగా వెల్లడించింది. అందులో స్థానిక డీఎస్పీ-సీఐల










ఓవరాక్షన్ ప్రదర్శించి ఎమ్మెల్యేలను మెప్పించేందుకు చేస్తున్న వైనాన్ని వివరించింది. పైలెట్,ఎస్కార్టు వాహనాలతో సైరన్ మోగించుకుంటూ తిరుగుతున్న వైనంపై ప్రజల్లో వెల్లువెత్తుతున్న విమర్శలను ఆ కథనంలో వివరించింది. కాగా తాజాగా సీఎం చంద్రబాబు నిర్వహించిన కలెక్టర్-ఎస్పీల కాన్ఫరెన్సులో దాని గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ‘ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో సైరన్ వేసుకుని వెళ్లడం మంచిది కాదు. ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయి. మనం సింప్లిసిటీ మెయింటైన్ చేయాలి. అందరికీ ఆదర్శంగా ఉండాల’ని హితవు పలికారు.

అధికారంలోకి వచ్చి ఇన్నిరోజులయినా మందుబాబుల గొంతులో ఇంకా జగన్ జె బ్రాండ్లే వెళుతున్న వైనంపై ‘మహానాడు’లో జులై 11న ‘జనంలో ఇంకా జగన్ బ్రాండ్లు’ శీర్షికతో వార్తా కథనం వెలువడిన విషయం తెలిసిందే.

కాగా తాజా సదస్సులో ఈ అంశాన్ని ప్రస్తావించిన చంద్రబాబు.. త్వరలో అన్ని బ్రాండ్ల మద్యం అందుబాటులోకి రానుందని, ఇలా చేయడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణా తగ్గుతుందని బాబు ప్రకటించారు. తాము ప్రవేశపెట్టనున్న కొత్త లిక్కర్ పాలసీ దేశంలోనే అత్యుత్తమంగా ఉండబోతోందన్నారు.

మిగతా.. 2లో



## జగన్‌కు 900 మందితో సెక్యూరిటీ కావాలట

“ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌కు ఎవరితో భయం? ఎందుకు సెక్యూరిటీ పెంచాలని యాగీ చేస్తున్నారు? సర్కారు భద్రతతోపాటు డజన్ల మంది ప్రైవేటు సెక్యూరిటీ ఉన్న జగన్‌కు ఇంకా సెక్యూరిటీ అవసరమా? అసలు ఇంటి నుంచి బయటకు రాని జగన్‌కు అంతమంది సెక్యూరిటీ ఎందుకు? తనకు సీఎంతో సమానంగా సెక్యూరిటీ ఇవ్వాలంటూ హైకోర్టుకెక్కిన జగన్ తీరుపై సొంత పార్టీ నేతలే నవ్వుకుంటున్నారు. నిజానికి జగన్, అవినాష్‌రెడ్డి వల్లే తమ ప్రాణాలకు ముప్పు ఉందని, దస్తగిరి సహా పులివెందుల ప్రజలు కోర్టుకెక్కి, పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న వైనం. ‘అసలు జగన్ వల్లే అందరికీ ప్రమాదం. కానీ రివర్సులో ఆయనే అదనపు సెక్యూరిటీ కావాలనడం వింత’ అని కడప వాసులు నోరెళ్లబెడుతున్నారు.”

2లో..




## సచివాలయాల్లో ఇసుక బుకింగ్ సదుపాయం

- వినియోగదారుడు అక్కడే డబ్బులు చెల్లించాలి
- రీచ్ నుంచి ఇంటికి ఇసుక తీసుకెళ్లడానికి రవాణా ఛార్జీలు కూడా సచివాలయాల్లోనే చెల్లింపు
- ఇసుక సామాన్యుడి హక్కు
- ఇసుక అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు చేయిస్తాం
- కలెక్టర్ల సదస్సులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి,మహానాడు:

ఇసుక కావాల్సిన వినియోగదారులు తమ ప్రాంతంలోని సచివాలయంలో ఇసుక బుక్ చేసుకునే విధానం తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో గనుల శాఖ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. ఇసుక ప్రకృతి ప్రసాదించిన సహజ వనరు అని, అది సామాన్యుడి హక్కు అని, దాన్ని ఎవరికి వారు ఇష్టానుసారం దోచుకోవడాన్ని తమ ప్రభుత్వం సహించదన్నారు. సామాన్యులందరికి

మిగతా.. 2లో



విద్యుత్ కోతలు కనిపించకూడదు

3లో



మిషన్ లైఫ్‌లోనూ ఆంధ్రప్రదేశ్ ‘లీడర్’

4లో



ముగిసిన టెట్ దరఖాస్తుల స్వీకరణ

5లో



భూమి తీసుకుని డబ్బులు అడిగితే దాడులు చేశారు

6లో



## శవానికి గచ్చిబౌలి కేర్ డాక్టర్ల చికిత్స

- ఇదో ఠాగూర్ సినిమా

నర్సాపూర్,మహానాడు:

చిరంజీవి ఠాగూర్ సినిమా చూశారా? చచ్చిపోయిన వారికి సీరియస్‌గా ట్రీట్‌మెంట్ చేసి లక్షలు వసూళ్లు చేసిన సీన్లు గుర్తున్నాయా? ఇప్పుడు గచ్చిబౌలి కేర్‌లో సేమ్ టు షేమ్ సీన్ రిపీటయింది.

మెదక్ జిల్లా నర్సాపూర్ గ్రామానికి చెందిన వెంకటేశ్ (50) క్యాన్సర్‌తో బాధ పడుతూ గచ్చిబౌలి కేర్ హాస్పిటల్‌లో జాయిన్ అయ్యాడు.. కేర్ హాస్పిటల్ డాక్టర్లు సర్జరీ కోసం రూ.5.50 లక్షలు తీసుకున్నారు. డాక్టర్లు మూడు రోజుల నుండి వెంకటేష్‌ను కుటుంబ సభ్యులకు చూడనివ్వకుండా ఇంకా రూ.4.50 లక్షలు కట్టాలని చెప్పారు. దీంతో, అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు ఐసీయూ అద్దాలు పగలకొట్టి లోపలికి వెళ్లగా, అప్పటికే వెంకటేశ్ చనిపోయి ఉన్నాడు. దీంతో శవానికి ట్రీట్మెంట్ చేసి డబ్బులు తీసుకున్నారని కుటుంబ సభ్యులు ఆరోపించారు.




## సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ రద్దు?

అమరావతి,మహానాడు:

ఏపీలో పరిపాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థ మీద ఒక ఫైనల్ డెసిషన్ కు వచ్చినట్టు తెలుస్తుంది. దాదాపు ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థని ముగించే దిశగా ఆలోచన చేస్తున్నారని తెలుస్తుంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండు నెలలు సామాజిక పెన్షన్లను సచివాలయ సిబ్బంది చేత ఇప్పించారు.

1వ తేదీనే 100 శాతం పంపిణీ చేశారు.పెన్షన్స్ ఇచ్చే వాలంటీర్లు చేసే పని సచివాలయ సిబ్బందితో పంచిస్తున్నారు సో వాటికి ఇబ్బంది లేదు. ప్రజల నుంచి ఎలాంటి సమస్యలు రావట్లేదు. ప్రజలు అసలు వాలంటీర్లను గుర్తు తెచ్చుకుంటున్నారా అన్న డౌట్ కొడుతుంది. ఇక వారికి శాలరీ కూడా చివరి సారి జూన్‌లో గౌరవ వేతనంగా ఇచ్చారని తెలుస్తుంది. జూలై, ఆగస్ట్ రెండు నెలలూ వారికి వేతనాలు అందలేదని తెలుస్తుంది.

వాలంటీర్లను కొనసాగించాలి అంటే

మిగతా.. 2లో

## అమెరికాకు మీరే ఆయువుపట్టు



- ఇక తెలంగాణకు రండి.. పెట్టుబడి పెట్టండి
- అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకొండి
- న్యూజెర్సీలో ప్రవాసులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

న్యూజెర్సీ,మహానాడు:

తెలంగాణ రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా దారిపొడవునా భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ “తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..’ అని ఎన్నారైలలో ఉత్సాహం నింపారు.

“గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను” అన్నారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువకుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు.

మిగతా.. 2లో

## హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్
- దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు
- అమెరికాలో సీఎంతో చర్చలు జరిపిన కంపెనీ ప్రతినిధి బృందం

2లో

## జయశంకర్ సార్ అడుగు జాడల్లోనే రాష్ట్ర సాధన

- నాటి ఉద్యమంతో పాటు స్వరాష్ట్ర ప్రగతిలో వారందించిన స్ఫూర్తిని కొనసాగించాం
- సబ్బండ వర్గాల సమున్నతే లక్ష్యంగా సాగిన పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించడమే ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు మనం అందించే ఘన నివాళి
- ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారి కృషిని స్మరించుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని



జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 06, ఆగస్టు 2024

# సచివాలయాల్లో ఇసుక బుకింగ్ సదుపాయం

(మొదటిపేజీ తరువాయి..)

ఇసుక ఉచితంగా లభించేలా పూర్తి పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇసుక కావాల్సిన వినియోగదారులు ఇకపైన తనకు ఎంత ఇసుక కావాలో తమ ప్రాంతంలోని సచివాలయంలోనే బుకింగ్ చేసుకునే విధానం తీసుకొస్తున్నామని, ఇసుక రీచ్ నుంచి తన ఇంటికి ఇసుక తీసుకెళ్లడానికి రవాణ ఛార్జీలు కూడా సచివాలయంలోనే చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రీచ్ నుంచి ట్రక్కులో ఇసుక వినియోగదారుడి ఇంటికి చేరిన తరువాత, వినియోగదారుడు తనకు ఇసుక చేరిందని చెప్పిన తరువాతే ఆ రవాణ ఖర్చులు ఆ ట్రక్కు యజమానికి రిలీజ్ చేసేలా పద్దతి తీసుకొస్తామన్నారు. ఇసుక తీసుకెళ్లడానికి ఉపయోగించే ట్రక్కులన్ని కూడా ప్రీపెయిడ్ టాక్సీల తరహాలో ఊబరైజేషన్ చేస్తామని చెప్పారు. రేట్లు కూడా స్టండర్డైజేషన్ చేస్తామన్నారు.

పేదలకు, సామాన్యులకు చెందాల్సిన ఇసుక పక్కదారి పట్టించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. ఇసుకలో ఉదాసీనంగా వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని ఆయన అధికారులకు సూచించారు.

### తప్పు చేసినోళ్లు తప్పించుకోలేరు

గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలు యథేచ్ఛగా జరిగాయని చివరకు సుప్రీం కోర్టుకు చెప్పినా సరే భయపడని స్థితికి వచ్చారన్నారు. తప్పు చేసినవాళ్లు ఎవరూ కూడా తప్పించు కోలేరని, టెక్నాలజీ ద్వారా ఇన్వెస్టిగేషన్ చేస్తే ఎవ్వరూ తప్పించుకోలేరని సీఎం చెప్పారు. అధికారులు కూడా సుప్రీం కోర్టు అడిగిన దానికి ఎలాంటి దాపరికాలు లేకుండా నిష్పక్షపాతంగా నిజాలు తెలియజేయాలని సూచించారు. ఇసుక అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు చేయిస్తామన్నారు. ఖనిజ సంపద ప్రభుత్వానికి ఒక ఆదాయ వనరు అని అందులో అక్రమాలకు తావు లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు

# సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ రద్దు?

(మొదటిపేజీ తరువాయి..)

ఏడాదికి వేల కోట్లు ఖర్చు పెట్టాలి. అందుకే వారు అవసరమా అన్న చర్చ సాగుతుంది.

వాలంటీర్లు అంతా గత ప్రభుత్వం వైసీపీ హయాంలో నియామకం జరిగింది.

ఈ వ్యవస్థను మరో విధంగా కొనసాగించాలని అనుకున్నా ఇపుడు కుదరదు.అలా చేస్తే వాలంటీర్ల వ్యవస్థకు మంగళం పాడినట్టే అని అంటున్నారు.

# 'నారా' నోట.. 'మహానాడు' మాట!

(మొదటిపేజీ తరువాయి..)

ఇక ఇసుక విధానంపై చేసిన ప్రసంగంలో, ట్రాన్సుపోర్టు చార్జీల అంశాన్ని కూడా చంద్రబాబు ప్రస్తావించారు. 'ఉచిత ఇసుక విధానం లోపాలు గుర్తించాలి. దానిపై అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి. వినియోగదారుడు సచి వాలయంలోనే బట్వాడా చార్జీలు చెల్లించే విధానం ప్రవేశపెడుతున్నాం.



వినియోగదారుడు ట్రక్కులో ఇసుక వచ్చిందని చెబితేనే, రవాణా ఖర్చు చెల్లించే విధానం తీసుకు వస్తున్నాం. ఇసుక తీసుకువెళ్లే వాహనాలను ప్రీపెయిడ్ ట్యాక్సీల తరహాలో ఊబరైజేషన్ చేస్తాం. రేట్లు కూడా స్థిరీకరిస్తాం. ఉచిత ఇసుక పాలసీకి తూట్లు పొడిస్తే సహించేది లేదని' విస్పష్టంగా ప్రకటించారు.

కాగా ఉచిత ఇసుక విధానానికి ట్రాన్సుపోర్టర్లు తూట్లు పొడుస్తూ, ప్రభుత్వానికి అప్రతిష్ట తె స్తున్న వైనంపై గత రెండురోజుల క్రితం 'సర్కారు కంట్లో ట్రాన్సుపోర్టర్ల ఇసుక' శీర్షికతో, 'మహానాడు'లో పరిశోధనాత్మక వార్తా కథనం వెలువడిన విషయం తెలిసిందే. చంద్రబాబు సర్కారు పేద-మధ్యతరగతి-సామాన్యులకు పైసా ఖర్చు లేకుండా, కేవలం తవ్వకాల చార్జీలు మాత్రమే వసూలు చేస్తు ఉచితంగా ఇస్తున్న ఉచిత ఇసుక విధానం.. ట్రాన్సుపోర్టర్ల దోపిడీతో నిర్వీర్యమవుతోందని 'మహానాడు' ఉదాహరణలతో సహా పరిశోధనాత్మక కథనం వెలువరించింది.

ట్రాన్సుపోర్టర్ల ధ నదాహంతో ఇసుక గత ప్రభుత్వంలో కంటే, ఇప్పుడు వందరూపాయలు పెరిగిన వైనాన్ని వివరించింది. ట్రాన్సుపోర్టర్లకు ముకుతాడు వేసి, 20 టన్నుల పరిమిత లోడింగ్ విధానాన్ని సమీక్షించకపోతే, బాబు ఇచ్చిన ఉచిత ఇసుక వల్ల ఉపయోగం ఉండదని స్పష్టం చేసింది. దానితోపాటు పోలీసు-మైనింగ్-రెవిన్యూ శాఖల సమన్వయం అవసమని సూచించింది. తాజా కలెక్టరు-ఎస్పీల సదస్సులో, సీఎం చంద్రబాబునాయుడు ఈ అంశాన్నే ప్రస్తావించడం గమనార్హం.

# దేశ రాజకీయాల్లో జనసేన ప్రస్థానం చారిత్రాత్మకం

**జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**

**గుంటూరు, మహానాడు:** పవన్ కల్యాణ్ అనే ఒక వ్యక్తితో మొదలై నేడు లక్షలాదిమంది క్రియాశీలక సభ్యులను కలిగి ఉండటమే కాకుండా మేలో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతీ చోటా గెలిచిన తొలి పార్టీగా జనసేన పార్టీ చరిత్ర సృష్టించిందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. దేశ రాజకీయాల్లోనే జనసేన ప్రస్థానం చారిత్రాత్మకమంటూ ఆయన వ్యాఖ్యానించారు. జనసేన క్రియాశీలక సభ్యత్వాలు 11 లక్షలు, ఒక్క గుంటూరు జిల్లాలోనే లక్ష సభ్యత్వాలు దాటిన నేపథ్యంలో శ్రీనివాస రావుతోటలో సోమవారం స్వీట్లు పంచుతూ , బాణాసంచా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ చాంద్ ఆధ్వర్యంలో గాజు గ్లాస్ దిమ్మె వద్ద పవన్ కల్యాణ్ , నాదెండ్ల మనోహర్ , పిడుగు హరిప్రసాద్ ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఒక ప్రాంతీయ పార్టీకి 11 లక్షల క్రియాశీలక సభ్యులు ఉండటం ఒక్క జనసేనకే సాధ్యమైం దన్నారు. పవన్ కల్యాణ్ నాయకత్వానికి క్షేత్రస్థాయిలో ప్రజామోదం ఏ స్థాయిలో ఉందో సభ్యత్వానికి వచ్చిన విశేష స్పందనే సాక్ష్యమన్నారు. రాష్ట్ర భవిష్యత్ పవన్ కల్యాణ్ తోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారనటానికి ప్రత్యక్ష నిదర్శనమే ఈ ప్రజా స్పందన అన్నారు. ప్రజలే తమంతట తాముగా స్పందిస్తూ రికార్డు స్థాయిలో సభ్యత్వాలు చేయించుకోవడం



ఎంతో ముదావహమన్నారు. నిబద్ధత , నిజాయితీ , విశ్వాసాలే పునాదిగా ఏర్పడ్డ జనసేన పార్టీ ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకొందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావు, సయ్యద్ హన్ను, కొల్లా పద్మావతి, బండారు రవీంద్ర, మిద్దె నాగరాజు, నాజర్ వలి, రఫీ, బాలకృష్ణ, సునీల్, వడ్డె సుబ్బారావు, జిడుగు సురేష్ బాబు, తేజ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ అడుగు జాడల్లోనే రాష్ట్ర సాధన

(మొదటిపేజీ తరువాయి..)

(6 ఆగస్టు) పురస్కరించుకుని, వారు తెలంగాణ కోసం చేసిన కృషిని, త్యాగాన్ని , తెలంగాణ తొలిముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు.

తొలిదశ నుంచి మలి దశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా వారు చేసిన భావజాల వ్యాప్తి, దశాబ్దాలపాటు సాగిన ఉద్య మంలో వారు అందించిన అచంచల పోరాట స్ఫూర్తి అజరామరమైనదని కేసీఆర్ కొనియాడారు.

వారి అడుగుజాడల్లో తాను మలిదశ తెలంగాణ ఉద్యమానికి సారథ్యం వహించి, చివరి దాకా శాంతియుత పద్ధతిలో, పార్లమెంటరీ పంథాలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగించి, అరవై ఏండ్ల స్వయంపాలన ఆకాంక్షను నిజం చేసుకున్నామని కేసీఆర్ అన్నారు.

రాష్ట్ర సాధన అనంతరం ప్రజల మద్దతుతో స్వరాష్ట్రంలో ప్రారంభమైన మొట్టమొదటి ప్రభుత్వాన్ని ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితోనే కొనసాగించమని తెలిపారు.

ఉద్యమాన్ని నడిపి గమ్యాన్ని చేరుకోవడంలోనూ., తదనం తరం పదేండ్ల అనతికాలంలోనే దేశానికే ఆదర్శవంతమైన పాలన అందించడంలోనూ వారి స్ఫూర్తి ఇమిడివున్నదని కేసీఆర్ తెలిపారు. స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలను, సకల జనులను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపిన బిఆర్ఎస్ పాలన అందించిన స్ఫూర్తిని కొనసాగిస్తూ, తెలంగాణను మరింతగా ప్రగతి పథంలో నడిపేలా కృషి చేయడమే వారికం దించే ఘన నివాళి అని కేసీఆర్ పేర్కొన్నారు.

# జగన్‌కు 900 మందితో సెక్యూరిటీ కావాలట

- సీఎం హెూదాలో భద్రత కల్పించాలని హైకోర్టును ఆశ్రయించిన జగన్

**అమరావతి,మహానాడు:** తన భద్రతను పునరుద్దరించాలని, జూన్ 3వ తేదీ నాటికి 900 మందితో ఉన్న భద్రతను పునరుద్దరించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ హైకోర్టును ఆశ్రయించారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్ దాఖలు చేశారు.

జగన్కు భద్రత తగ్గించారన్న వాదనను పోలీసు శాఖ, ప్రభుత్వ వర్గాలు కొట్టిపారేశాయి. వ్యక్తిగత భద్రత తగ్గించారని హైకోర్టును జగన్ ఆశ్రయించిన నేపథ్యంలో.. నిబంధనల మేరకు జగన్‌కు భద్రత కేటాయించామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. జగన్‌కు జెడ్ ప్లస్ భద్రత కొనసాగుతుందని అధికారులు తేల్చి చెప్పారు. సీఎం హెూదాలో అదనంగా ఇచ్చే భద్రత మాత్రమే తగ్గించామని పోలీసు శాఖ వెల్లడించింది. అయితే, సీఎం హెూదా భద్రత ఇవ్వడం కుదరదని అధికారులు తెలిపారు.

అత్యాధునిక రక్షణ పరికరాలు, నివాసం చుట్టూ 30అడుగుల ఎత్తున ఇనుప గోడకంచె, బుల్లెట్ ప్రూఫ్ క్రూయిజర్ వాహనాలు.. మూడు షిఫ్టుల్లో 986 మంది భద్రతా సిబ్బంది.. ఇదంతా ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ గురించి అనుకుంటే పొరపాటే! మాజీ సీఎం జగన్ ఏర్పాటు చేసుకున్న భద్రతకు సంబంధించిన లెక్కలివి. ఎన్నికల్లో ఓడిన జగన్ తాజాగా తనకు జూన్ 3వ తేదీ నాటికి ఉన్న భద్రతను పునరుద్ధరించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం.

సాధారణంగా వీఐపీ భద్రతా సిబ్బంది 100 మందికి మించి ఉండరు. కానీ మాజీ సీఎం జగన్, ఆయన కుటుంబ సభ్యుల భద్రత చిన్న గ్రామ జనాభాతో సమానం. దేశంలో మరే ముఖ్యమంత్రికి లేని స్థాయిలో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ యాక్ట్ పేరుతో ప్రత్యేక చట్టమే తెచ్చారు. కమాండో తరహాలో స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ఏర్పాటు చేశారు.

దక్షిణ భారతదేశంలోని ముఖ్యమంత్రులందరి ఇళ్ల దగ్గర భద్రత కలిపినా అంత మంది ఉండకపోవచ్చు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ మూడు షిఫ్టుల్లో 934 మంది ఆయన రక్షణలో నిమగ్నమై ఉంటారు. అంటే ఒక్కో షిఫ్టులో 310 మంది పైమాటే. ఇక ఆయన బయటకు అడుగు పెడితే భద్రతా సిబ్బంది సంఖ్య మూడింతలు మించుతుంది. వారందరికీ ఒక్కొక్కరికి నెలకు సగటున 50వేల లెక్కన ఐదేళ్లలో చెల్లించింది 296 కోట్ల రూపాయల పైమాటే. జగన్ పర్యటనలో పరదాలు కట్టడం, రోడ్ల వెంట చెట్లు కొట్టేయడం చేస్తుంటారు.

సీఎం హెూదాలో ఏం చేసినా ఎవ్వరూ అడిగే ప్రయత్నం



చేయనేలేదు. కానీ, ఇప్పుడు ఆయన ఎమ్మెల్యే మాత్రమే. ప్రతిపక్షనేత హెూదా కూడా లేకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా లేని స్థాయిలో రక్షణ కల్పిస్తున్నారు. జగన్ కాన్వాయ్‌లో రెండు అత్యాధునిక ల్యాండ్ క్రూయిజర్ బుల్లెట్ ప్రూఫ్ కార్లు ఉన్నాయి. జడ్ ప్లస్ కేటగిరిలో నేషనల్ సెక్యూరిటీ గార్డుల ఆధీనంలో ఉన్న చంద్రబాబుకు బుల్లెట్‌ప్రూఫ్ ఫార్చునర్ వాహనం మాత్రమే ఉంది.

జగన్ తన భద్రతపై తరచూ ఆందోళన వ్యక్తం చేయడంపై ఇతర పార్టీల నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం మాదక ద్రవ్యాలకు అడ్డాగా మారింది. ఓ వైపు గంజాయి విక్రయాలతో పాటు డ్రగ్స్ రవాణా మితిమీరిపోయింది. తీరంలో పోర్టుల్లో పెద్ద మొత్తంలో డ్రగ్స్ కూడా పట్టుబడ్డాయి. ఎన్నికలకు ముందు విశాఖ పోర్టులో భారీ మొత్తంలో కంటెయినర్లో డ్రగ్స్ పట్టుబడడం తెలిసిందే. భారీగా దొరికిన డ్రైడ్ ఈస్ట్ నమూనాలను సీబీఐ ప్రయోగశాలలకు పంపారు. ఇప్పటి వరకు నివేదికలు బయటకు బయటకు రాకున్నా కేసుపై సందేహాలున్నాయి.

ఈ నేపథ్యంలో జగన్ తనకు పూర్వ భద్రత కల్పించాలని కోర్టుకెక్కడం తనకు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించడం లేదని ఏపీకి చెందిన ఓ సీనియర్ నేత వ్యాఖ్యానించడం గమనార్హం

# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్
- దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు
- అమెరికాలో సీఎంతో చర్చలు జరిపిన కంపెనీ ప్రతినిధి బృందం

**హైదరాబాద్,మహానాడు:** ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఇరవై వేల మంది ఉద్యోగులుండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది.

అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది.

గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది.

టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు.

హైదరాబాద్‌లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్



మరియు క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది.

ఐటి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్‌ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు.

కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు.

హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర టైర్-2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్నిస్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు

# అమెరికాకు మీరే ఆయువుపట్టు


(మొదటిపేజీ తరువాయి..)

రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఇన్ పుట్ సబ్సిడీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. భవిష్యత్తు ప్రణాళికలతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.

తమ పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావు లేదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే తమ ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యమిస్తామని చెప్పారు. 'ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరి గింది. గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారు. వచ్చినా అది ఉండనే ఉండదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూలేని పోని అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాల కోరుల మాటలు తప్పని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం...' అని సీఎం ప్రకటించారు.

మీ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారని ప్రవాసులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించాలని స్వాగతించారు. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు , సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా అమెరికాలోని ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడుతూ, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో



నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు మీరందరూ కలిసి రావాలని ప్రవాసులకు సీఎం పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని ఎన్నారైలు అభినందించారు. హైదరాబాద్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, భవిష్యత్తు ప్రణాళికలను అందరూ ప్రశంసిం చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రచారంలో ప్రభు త్వంతో కలిసి పాల్గొంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే పాటలు, నృత్యాలతో కూడిన భారీ ప్రదర్శనను చిన్నారులు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి...' అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్‌లు, హెల్త్‌కేర్, అర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 06, ఆగస్టు 2024




## ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తాం..

- ఇంటి నిర్మాణానికి రూ.4.30 లక్షలు సాయం
- గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంపై శ్రద్ధ చూపలేదు...కేంద్రం ఇచ్చిన నిధులనూ పక్కదారి పట్టించింది.
- పర్యాటక రంగం అభివృద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు
- గృహ నిర్మాణం, పర్యాటక రంగాలపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణంపై గట్టిగా ఫోకస్ పెట్టాలి. ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ నిర్మించి ఇస్తాం. రాష్ట్రంలో పీఎంఏవై-అర్బన్, పీఎంఏవై-రూరల్, పీఎం జన్మన్, ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్‌లో కలిపి 9,11,594 ఇళ్లు పెండింగులో ఉన్నాయి. 5,74,710 ఇళ్ల నిర్మాణం అసలు చేపట్టలేదు..ఇవి పూర్తి చేయాల్సిన బాధ్యత మేం తీసుకుంటాం. ప్రభుత్వాలు మారినా పథకాలు మార్చితే లబ్ధిదారులు ఇబ్బంది పడతారు.

గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల పట్ల దుర్మార్గంగా ప్రవర్తించింది. సెంటు స్థలం పేరుతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు. ఆవ భూములు, మునిగిపోయే చోట పేదలకు స్థలాలు ఇచ్చారు. వాటిని చదును చేసేందుకు ఎక్కువ ఖర్చు చేయాల్సి వచ్చింది. తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి విక్రయించారు.

25 లక్షల ఇళ్లు కడతానని గొప్పగా చెప్పి కేవలం 7 లక్షలు మాత్రమే చేపట్టారు. పెండింగులో ఉన్న ఇళ్లను పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. అర్బన్ హౌసింగ్‌కు మన ప్రభుత్వ హయాంలో రూ.2.5 లక్షలు అందించాం. అందులో రూ.లక్ష రాష్ట్రం, రూ.1.5 లక్షలు కేంద్రం అందించింది.

ఏజన్సీ ప్రాంతాల్లో తప్ప అన్ని ప్రాంతాల్లో అర్బన్ హౌసింగ్ కవర్ అయింది. ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.50, రూ.75 వేలు అందించాం. గత ప్రభుత్వం అనర్హులకు ఇల్లు కేటాయిస్తే ఇస్తే చర్యలు తీసుకోండి. 2004-14 వరకు కూడా ఇళ్ల నిర్మాణంలో అక్రమాలు జరిగాయి.

పెండింగులో ఉన్న 9,11,594 ఇళ్లు నిర్మించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇంటి నిర్మాణానికి లబ్ధిదారులకు అందించే రూ.2.5 లక్షలను రూ.1.80 లక్షలకు తగ్గించింది. కేంద్రం రూ.1.50 లక్షలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ.30 వేలు మాత్రమే ఇచ్చింది.

5,74,710 ఇళ్లు ప్రారంభించలేదు. ఈ లెక్కలు కేంద్రానికి చేరితే మళ్లీ నిధులు రావు. ఈ విషయం లబ్ధిదారులకు వివరించి ఇంటి నిర్మాణం చేపట్టేలా కృషి చేయాలి. కేంద్రం దేశ వ్యాప్తంగా 3 కోట్ల ఇళ్లు మంజూరు చేసింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4.30 లక్షలు లబ్ధిదారుకు అందిస్తాం.

మన ప్రభుత్వం అర్బన్ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలం ఇవ్వబోతోంది. 2014-19 మధ్య మంజూరై నిర్మాణ దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేస్తాం.

ఎన్టీఆర్ రూరల్ హౌస్ లో ఇచ్చిన ఇళ్లు కూడా రికార్డు చేయాలి...వాటికి గత ప్రభుత్వం నిధులు నిలిపేసింది. ఆ లబ్ధిదారులకు కూడా నిధులు చెల్లిస్తాం. కొందరు పాలకుల వల్ల ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది.

నీరు – చెట్టు, NREGSలో పెండింగులో ఉన్న బిల్లులు కూడా త్వరలో చెల్లిస్తాం.ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసిన రూ.3,183 కోట్లను గత ప్రభుత్వం మళ్లించింది. రూ.500 కోట్లు గ్రామీణ హౌసింగ్ నుండి మళ్లించారు. నిధులు మళ్లించినందుకు కేంద్రం రాష్ట్రంపై రూ.28 కోట్లు ఫైన్ కూడా వేసింది.

రూ.8 వేల కోట్లు కేంద్ర నుండి రాకుండా చేశారు. 5 వేల కోట్లు కార్పొరేషన్లకు రావాల్సిన ఫండ్స్ రాకుండా చేశారు. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించవచ్చు. ఏపీకి ఉన్న అవకాశాలు ఏ రాష్ట్రానికి లేవు.

రాష్ట్రంలో మంచి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. గండికోట ఒక చారిత్రాత్మక ప్రదేశం. అరకు కూడా ఆహ్లాదకరమైన ప్రాంతం. రాష్ట్రంలో టెంపుల్ టూరిజంలో నెంబర్ వన్‌గా ఉంది. పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

శ్రీశైలంలో టెంపుల, వాటర్ ప్రాజెక్టు, టైగర్ రేంజ్ ప్రాంతం కావడంతో అభివృద్ధి చేసుకునేందుకు మంచి అవకాశాలు ఉన్నాయి.ఐటీసీ, నోవోటెల్, మిగతా సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయి. అమరావతికి కూడా స్టార్ హోటల్స్ రావాల్సి ఉంది. పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు పీపీపీ మోడల్‌లో ప్రమోట్ చేయాలి. రాష్ట్రంలో 10 పోర్టులు, 10 ఎయిర్ పోర్టులు ఉన్నాయి.. కొద్దిగా శ్రద్ధపెడితే పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు వస్తాయి.

## ముఖ్యమంత్రులకు వరం.. రైతులకు శాపం

- 20 ఏళ్లలో 12% నిర్వాసితులకు మాత్రమే ప్యాకేజి
- పదేళ్లుగా పోలవరం ప్రాజెక్టులో దోపిడీ..
- సాంకేతిక అంశాలు పరిష్కరించకుండా నిర్మాణం ఎలా..?
- ప్రాజెక్టుని పరిశీలించిన బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్

**పోలవరం,మహానాడు:**

పోలవరం ప్రాజెక్టులో గడిచిన కొన్నేళ్లుగా దోపిడీ జరగడం తప్ప.. పనుల్లో ప్రగతి కనిపించడం లేదని బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ధ్వజమెత్తారు.. కొందరు అధికారులు,



పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆయన ప్రాజెక్టు పనులను పరిశీలించారు.. ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన స్పిల్ వే, ఛానెల్, కాఫర్ డ్యాములు, డయా ఫ్రమ్ వాల్ సహా ఇతర నిర్మాణ పనులను దగ్గరుండి చాలాసేపు పరిశీలించారు..

అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ.. సాంకేతికంగా చేయాల్సిన పనులు ముందు చేయకుండా.. కమీషన్లు, కాసుల కోసం అత్యవసరంగా కొన్ని పనులు చేసేశారని.. ఆ కారణంగా గత పదేళ్లలో పోలవరం ప్రాజెక్టు పురోగతి అగమ్యగోచరంగా మారిందన్నారు.. కాఫర్ డ్యాములు పూర్తిగా నిర్మించకుండా డయా ఫ్రమ్ వాల్ నిర్మాణం.. అది కూడా నాణ్యత లేకపోవడం, నీటిని మళ్లించడంలో సాంకేతిక పద్ధతులు పాటించకపోవడం వంటి తప్పుల కారణంగా ప్రాజెక్టు నిర్మాణం మూడు అడుగులు ముందుకు.. ఆరు అడుగులు వెనక్కు కదులుతుందని పేర్కొన్నారు.

కేంద్రం ఇచ్చిన సహకారాన్ని వాడుకోకుండా, రెండు ప్రభుత్వాలు కేవలం కాసుల కోసం వారికి నచ్చిన వారికి కాంట్రాక్టులు ఇచ్చుకుని.. అవినీతికి పాల్పడ్డారని దుయ్యబట్టారు.. కేవలం ఇది పాలకులకు మాత్రమే వరంగా మారిందని.. రైతులకు, నిర్వాసితులకు శాపంగా మారిందని ఆయన తెలిపారు.

### రెండు దశాబ్దాలుగా నిర్వాసితుల సమస్యలు..

ఏదైనా సాగునీటి ప్రాజెక్టు నిర్మిస్తుంటే ముందుగా నిర్వాసితులను పునరావాసాలకు తరలించాలి.., ఆ తర్వాత ముంపు గ్రామాలకు ఖాళీ చేయించాలి, ఆపై అక్కడ రిజర్వాయర్ నిర్మాణం, ప్రాజెక్టు, కాలువల నిర్మాణం అన్ని పనులు సమాంతరంగా జరగాలి. కానీ ఈ పోలవరం ప్రాజెక్టులో మాత్రం డబ్బులు త్వరగా మిగిలేలా కాలువ తవ్వకాల పనులు మొదట చేసేసి.. అలాగే అన్నిటా మిగుల్చుకునే పన్నాగమే పన్నారన్నారు.

మొత్తం 1.06 లక్షల మందికి పునరావాసం కల్పించాల్సి ఉండగా.. గత 20 ఏళ్లలో కేవలం 12% మందికి మాత్రమే పునరావాసం కల్పించారని.. ఆర్ అండ్ ఆర్ చట్టం ప్రకారం ప్రాజెక్టు పూర్తయ్యే సరికి 100% అందరికీ పునరావాసం కల్పించాలని.. కానీ ఇక్కడ ఆ పరిస్థితి లేదని పేర్కొన్నారు.. పునరావాసం కోసం కేంద్రం ఇచ్చిన నిధులు ఏం చేశారు..?

కేంద్రాన్ని తప్పుదోవ పట్టించి పనులను అడ్డగోలుగా దోచుకోవడానికి చేయడం న్యాయమా అంటూ నిలదీసారు.. “ఇన్నాళ్లు జరిగినది పక్కన పెట్టి.. రానున్న రెండేళ్లలో ప్రాజెక్టుని పూర్తి చేసి, రైతులకు నీళ్లు అందించేలా ప్రభుత్వం పని చేయాలనీ.. లేని పక్షంలో బీసీ వై పార్టీ తరపున ప్రాజెక్టు దగ్గర ఉద్యమం ఉధృతంగా చేస్తామని... రైతులకు పూర్తిగా అండగా నిలుస్తామని” హెచ్చరించారు.

## రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ నిద్రపోతుంది

- కళ్ల ముందే మనిషిని చంపుతుంటే పోలీసులు ఆపలేరా?
- మాజీ మంత్రి పేర్ని నాని

**అమరావతి,మహానాడు:**




ఎస్ఐ, కానిస్టేబుళ్ల కళ్లెదుటే శ్రీశైలం నియోజకవర్గం సీతారామపురంలో వైయస్ఆర్ సీపీ నేత పసుపులేటి సుబ్బారాయుడిని (65 ) ఇంట్లో నుంచి బయటికి లాగి టీడీపీ నాయకులు అతి దారుణంగా చంపిన వైనం.నడిరోడ్డుపై హత్యలు, దాడులు చేస్తుంటే పోలీసులు కనీసం గాల్లోకి కూడా కాల్పులు జరపలేదు. ఏపీలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైపోయింది గతంలో బీహార్,ఉత్తరప్రదేశ్ లో రాజకీయ ప్రేరేపిత దాడులు జరిగేవి.. ఇప్పుడు అలాంటి సంస్కృతిని కూటమి ప్రభుత్వం ఏపీకి తీసుకువచ్చింది.

## జయశంకర్ కలలు కన్న ప్రజా తెలంగాణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,మహానాడు:**



ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న ప్రజా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమవుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన పోరాడిన తీరును మంత్రి కొండా సురేఖ స్మరించుకున్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కాంక్షను ప్రజల్లో రగిలించి, తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా యువతను పోరుబాట పట్టించిన జయశంకర్ సార్‌కు తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతస్థానం ఉంటుందని మంత్రి తెలిపారు. జయశంకర్ ఆశయ సాధన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, వారి అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తుందని మంత్రి అన్నారు. నియంతృత్వ పాలనలోతల్లడిల్లిన తెలంగాణకు నూతన జవసత్వాలు కల్పిస్తామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

## ఓ రిటైర్డ్ డీజీపీ, ఐజీ కలిసి రెడ్‌బుక్ అమలు చేస్తున్నారు

- టీడీపీ ప్రభుత్వంలో పోలీసుల కొత్త పోకడ
- చివరకు పోలీసులపైనా దాడులు. ఇది అతి దారుణం
- అయినా పవన్‌కళ్యాణ్ నోరు మెదపడం లేదు
- మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య

**తాడేపల్లి,మహానాడు:**

రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్రంలో ఓ రిటైర్డ్ డీజీపీ, ఐజీ.. ఇద్దరూ కలిసి అమలు చేస్తున్నారని.. దేశంలో ఇంత కిరాతకంగా రాజ్యాన్ని నడుపుతున్న ప్రభుత్వం ఎక్కడైనా ఉందా? అని పేర్ని నాని ప్రశ్నించారు. అలాగే, ఇంత ప్రభుత్వ ప్రేరేపిత హింస ఏ రాష్ట్రంలోనైనా జరుగుతోందా? అని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య నిలదీశారు.

రాష్ట్రంలో గడిచిన 60 రోజులుగా అంబేడ్కర్ రాజ్యాంగం బదులు.. నారా లోకేష్ ప్రకటించిన రెడ్‌బుక్ రాజ్యాంగానికి లోబడి పరిపాలన సాగుతోందని మాజీ మంత్రి పేర్ని నాని ఆక్షేపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడే పోలీసు విధి నిర్వహణను కొత్త పోకడలతో నడిపించే పరిస్థితి కనిపిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని పోకడలు కూటమి ప్రభుత్వంలో చూస్తున్నామని చెప్పారు.

గతంలో యూపీ, బీహార్‌లో ఇలాంటి ప్రభుత్వ ప్రేరేపిత హింసను చూశామన్న నాని.. ఇప్పుడు ఆ పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని స్పష్టం చేశారు. రోజురోజుకూ రాష్ట్రంలో హింస పేట్రేగిపోతోందని ఆవేదన చెందారు. పోలీసుల సమక్షంలోనే ఇదంతా జరుగుతోందన్న ఆయన, చివరకు పోలీసులపైనా దాడులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఇంత జరుగుతున్నా, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నోరు మెదపడం లేదని ప్రస్తావించారు.

నంద్యాల జిల్లా మహానంది మండలం సీతారామాపురంలో జరిగిన దారుణ హత్య అత్యంత హేయమన్న పేర్ని నాని.. ఆ ఘటనపై కూటమి ప్రభుత్వ పెద్దలు సిగ్గు పడాలని చెప్పారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను కూటమి ప్రభుత్వం ఏ స్థాయిలో దిగజార్చిందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని అన్నారు. జిల్లా కేంద్రానికి కేవలం 12 కి.మీ దూరంలో ఉన్న సీతారామాపురంలో, టీడీపీ మూకలు యథేచ్ఛగా దాడి చేసి, దారుణంగా హత్య చేసినా, దానిపై ముందే సమాచారం అందించినా, పోలీసులు స్పందించలేదని పేర్ని నాని ఆక్షేపించారు.

సీతారామాపురంలో సుబ్బారాయుడి హత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్య అని ఆయన తేల్చి చెప్పారు. హత్య జరిగిన తరవాత తాపీగా అక్కడికి చేరుకున్న పోలీసులు, శవాన్ని కాపలా కాయడం కోసం వచ్చినట్లు ఉందని వ్యాఖ్యానించారు.

ఇంకా జగ్గయ్యపేటలో గంజిపల్లి శ్రీనివాస్‌పై అత్యంత దారుణంగా దాడికి దిగిన పచ్చమూకలు విచ్చలవిడి స్వైర విహారం చేస్తున్నారని పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్



శాంతిభద్రతలపై తేనె పూసిన మాటలతో ప్రజలను ఎలా మభ్యపెట్టారో చూడాలన్న పేర్ని నాని.. ప్రెస్‌మీట్‌లో ఆ వీడియోలు ప్రదర్శించారు.

గతంలో 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ల తొలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన చంద్రబాబు.. ‘మా కార్యకర్తలు పదేళ్ల నుంచి అధికారానికి దూరంగా ఉన్నారు. వాళ్ల నాలుకలు తడపండి’ అని చెప్పిన విషయాన్ని గుర్తు చేసిన నాని.. తాజాగా చంద్రబాబు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో చేసిన వ్యాఖ్యలను మీడియా ముందు ప్రదర్శించారు.రాజకీయ పార్టీ తరహాలోనే ప్రభుత్వాన్ని నడుపుతామని చంద్రబాబు చెప్పడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అప్పటి కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో.. అప్పటి సీఎం వైయస్ జగన్, ఏం మాట్లాడారన్నది కూడా పేర్ని నాని చూపారు.

పవన్ కళ్యాణ్ ఎన్నికలకు ముందు తాను కానిస్టేబుల్ కొడుకునని.. ఖాకీ విలువ తెలుసని చెప్పారని.. మరి ఇవాళ రాష్ట్రంలో పోలీసులపై దాడి చేస్తుంటే నోరెందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వమే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేయడం తప్పు కాబట్టి.. ప్రజావేదికను కూలగొట్టారని, ఇంకా గతంలో జగన్‌గారిని సైకో అని విమర్శించిన పవన్‌కళ్యాణ్, కొచ్చిన్‌లో మారాడ్ బిల్డింగ్స్, ఢిల్లీలో సూపర్ టెక్ టవర్స్‌ని సుప్రీం కోర్టు కూల్చివేయించిన ఘటనలను ప్రస్తావిస్తూ.. ఆ ఘటనలలో కోర్టులను.. జగన్‌ని అన్నట్లు సైకో అని ఎందుకు అనలేక పోయారని నిలదీశారు.

## విద్యుత్ కోతలు కనిపించకూడదు

- ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో మొదటి స్థానంలో ఉండాలి
- గత ప్రభుత్వ వేధింపులతో రాష్ట్రానికి చెందిన పెట్టుబడిదారులు కూడా పక్క రాష్ట్రాలకెళ్లారు
- పెండింగ్‌లో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి
- చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తాం...ఈనెల 7న చీరాలలో చేనేత దినోత్సవం నిర్వహణ
- కలెక్టర్ల సమావేశంలో ఆయా శాఖలపై సీఎం చంద్రబాబు

**అమరావతి,మహానాడు:**




పెండింగులో ఉన్న రైల్వే క్రాసింగ్‌లు, ఫ్లై ఓవర్ల నిర్మా ణంపై దృష్టి పెట్టాలి. 2014-19 మధ్య ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి యేడాది తప్ప మిగతా 4 ఏళ్లు మొదటి స్థానంలో ఉన్నాం. రోడ్ల నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుండి ఎక్కువగా కాలయాపన జరుగుతోంది. అడవులు తవ్వకు పోయినప్పుడు స్తబ్దుగా ఉన్నారు...రోడ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు.

పరిశ్రమలకు కేటాయించాల్సిన భూములను ప్రచారం కోసం ఇళ్ల స్థలాల కేటాయించారు.ఏపీఐఐసీలోనూ అక్రమాలు జరిగాయి. పోర్టుల నిర్మాణంలో టీడీపీ హయాంలో పీపీపీ తీసుకొస్తే గత ప్రభుత్వం ఈపీసీ విధానం తీసుకొచ్చింది. పోర్టులు త్వరితగతిన పూర్తవ్వాలి. 9 ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి. 4 కొత్త పోర్టులు వస్తున్నాయి. మరో 3 విమానాశ్రయాలు వస్తాయి...మొత్తం 10 ఎయిర్ పోర్టుల నిర్మాణం పూర్తవ్వాలి.

ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో నెంబర్ వన్‌గా ఉండాలి. గత ప్రభుత్వ దుర్మార్గ చర్యలతో రాష్ట్రానికి చెందిన వారు కూడా పెట్టుబడులు పెట్టకుండా పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. ఏ ప్రాజెక్టైనా ఆసల్యం అయితే ఖర్చు అదనం అవుతుంది.

గతంలో పీపీఏలు రద్దు చేశారు. పీపీఏలు రద్దు చేసినందుకు ఆయా సంస్థలకు డబ్బులు చెల్లించాల్సి వచ్చింది. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉండకూడదు. విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టీడీపీనే. కొరత విద్యుత్ ను అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. కానీ తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలతో మళ్లీ కోతలు వచ్చాయి.

విద్యుత్ ఆదాకు కూడా ప్రాధాన్యం ఉండాలి. పవర్ కొరత ఉన్న చోట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాట్లు చేయాలి. పగటి పూటే రైతులకు విద్యుత్ అందించాలి. విద్యుత్ వాహనాలు వినియోగం పెరగాలి.

గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులకు నిధులు ఖర్చు చేయలేదు. రోడ్లకు ప్రాధాన్యం ఇవ్వలేదు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులకు సంబంధించి ఒక్క ఫిర్యాదు కూడా నాకు రాకూడదు.

హ్యాండ్లూమ్స్‌ను ప్రమోట్ చేయాలి. ఈ నెల 7వ తేదీన చేనేత దినోత్సవాన్ని చీరాలలో నిర్వహిస్తాం. టాటా సంస్థతో మంగళగిరి చేనేతలు ఒప్పందం కుదుర్చుకుని విక్రయాలు చేస్తున్నారు..అలాంటి మోడల్ రావాలి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 06, ఆగస్టు 2024

# భారత్‌కు చేరుకున్న షేక్ హసీనా..

- విమానాన్ని అనుసరించిన భారత వాయుసేన ఫైటర్ జెట్
- సాయంత్రం 5.30 గంటలకు భారత్‌కు చేరుకున్న షేక్ హసీనా
- షేక్ హసీనా విమానాన్ని అనుసరించిన వాయుసేన ఫైటర్ జెట్స్
- భారత్ దౌత్య కార్యాలయం వద్ద భద్రత కట్టుదిట్టం
- ఢాకాకు ఎయిరిండియా విమాన సర్వీసులు రద్దు



**ఢిల్లీ,మహానాడు:**
బంగ్లాదేశ్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా సోమవారం సాయంత్రం 5.30 గంటలకు భారత్‌కు చేరుకున్నారు. ఆ దేశంలోని ప్రస్తుత పరిస్థితుల్లో పదవికి రాజీనామా చేసిన ఆమె సురక్షిత ప్రాంతానికి చేరుకోవాలని భావించారు. ఈ క్రమంలో సాయంత్రం భారత్‌కు వచ్చారు. ఇక్కడి నుంచి ఆమె నేరుగా లండన్ వెళ్లనున్నారు.

షేక్ హసీనా బంగ్లాదేశ్‌కు చెందిన సీ-130 విమానం భారత గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే భారత వైమానిక దళం యుద్ధ విమానాలు గాల్లోకి ఎగిరాయి. కొద్దిసేపు సీ-130 విమానాన్ని భారత ఫైటర్స్ జెట్స్ అనుసరించాయి. ఈ సీ-130 విమానంలో షేక్ హసీనా భారత్ చేరుకున్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు భారత వాయుసేన, సైన్యం ముందే సిద్ధమైనట్లుగా విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

బంగ్లాదేశ్‌లోని హింసాత్మక ఘటనల దృష్ట్యా ఆ దేశంలోని భారత దౌత్య కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. అదే సమయంలో ఢిల్లీలోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయం వద్ద కూడా భద్రతను పెంచారు.

బంగ్లాదేశ్ తాజా పరిణామాల నేపథ్యంలో ఎయిరిండియా విమానాలను రద్దు చేసింది. ఇప్పటికే టిక్కెట్లను కొన్న ప్రయాణికులకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రత అత్యంత కీలకమని వెల్లడించింది

### షేక్ హసీనా బెడ్డుపై పడుకొని ఆందోళనకారుల నిరసన

బంగ్లాదేశ్‌లో నెలకొన్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి భారత్ వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆందోళనకారులు ఢాకాలోని ప్రధాని నివాసంలోని ఆమె రూమ్‌లోకి వెళ్లి వీడియోలు తీసుకున్నారు.ఆమె సేద తీరే బెడ్డు ఇదేనంటూ దానిపై పడుకొని నిరసన తెలిపారు. దీంతోపాటు ఇంట్లోని చీరలు, పాత్రలు దొంగిలించారు. కిచెన్‌లోకి చొరబడి అక్కడున్న ఆహారాన్ని తింటున్న వీడియోలను షేర్ చేశారు.

# కేసీఆర్‌కు భూపాలపల్లి కోర్టు నోటీసులు

- కేసీఆర్‌కు బిగ్ షాక్




**భూపాలపల్లి,మహానాడు:**
డిజైన్ల మార్పు, నాణ్యత లోపాలే మేడిగడ్డ కుంగుబాటుకు కారణమంటూ ఆరోపిస్తూ దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణలో బీఆర్‌ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌కు భూపాలపల్లి కోర్టు నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. మరో ఆరుగురికి కూడా నోటీసులు జారీ చేసింది. కాగా మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యంపై రాజలింగంమూర్తి అనే సామాజిక కార్యకర్త ఈ పిటిషన్ దాఖలు చేశారు. డిజైన్లు మార్చడం, నాణ్యత లోపాల కారణంగానే మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందంటూ పిటిషన్‌లో రాజలింగం మూర్తి ఆరోపించారు.

# గేట్ కొట్టుకుపోతే ఏఈ, డీఈని డీమ్డ్ సస్పెన్షన్ చేస్తాం



- రిజర్వాయర్లు, చెరువులను నింపేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- ప్రతి నీటి బొట్టును మనం వినియోగించుకోవాలి
- తక్కువ నీటి వినియోగం, ఎక్కువ దిగుబడిని ఇచ్చే పంటలను ప్రోత్సహించాలి
- అన్ని త్రాగునీటి ట్యాంకులను సకాలంలో నింపాలి
- ప్రతి ఎకరాకు నీరు అందాలి. అదే మన లక్ష్యం
- నదుల అనుసంధానం జరగాలి
- జిల్లా కలెక్టర్ల సమావేశంలో జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 ముఖ్య నదులైన కృష్ణా, గోదావరి, పెన్నా, నాగావళి, వంశధారలున్నాయి. 35 చిన్న నదులున్నాయి. అదే విధంగా 38,422 మైనర్ ఇరిగేషన్ వనరులున్నాయి.మొత్తంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 4 కోట్ల ఎకరాల ఆయకట్టు ఉంది. రిజర్వాయర్లు, చెరువులను నింపేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి:


ప్రస్తుత వర్షాకాల/ వరద సీజన్‌లో ముందుగా వరద నీటిని వృథా కాకుండా మనం రిజర్వాయర్లను, చెరువులను నింపేందుకు సీఈలు, ఎస్ఈలతో సమీక్షించాలి. వరద నీటిని ఒడిసిపట్టి తక్షణమే ఎగువన ఉన్న రిజర్వాయర్లను నింపాల్సిన అవసరం ఉంది. ఒక్క చుక్క నీటిని కూడా వృథా చేయకూడదు. నీరు సముద్రం పాలు కానీయకూడదు. ప్రతి నీటి బొట్టును మనం వినియోగించుకోవాలి.

తక్కువ వ్యయంతో పూర్తయ్యే ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించేందుకు వాటిపై సమీక్ష చేయాలి. తక్కువ నీటి వినియోగం, ఎక్కువ దిగుబడిని ఇచ్చే పంటలను ప్రోత్సహించేలా వ్యవసాయ శాఖతో కలిసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలి. టెయిల్ ఎండ్‌తో పాటు నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద స్థిరీకరించబడిన ప్రతి ఎకరాకు నీరు అందాలి.

కాలువలకు నీటి విడుదల ప్రక్రియను కలెక్టర్లు సునిశితంగా పరిశీలించాలి. తదనుగుణంగా సకాలంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఈ ప్రక్రియలో నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖలు పాలుపంచుకోవాలి. అన్ని త్రాగునీటి ట్యాంకులను సకాలంలో నింపాలి.ప్రతి ఎకరాకు నీరు అందాలి. అదే మన లక్ష్యం.గేట్లు పెట్టడానికి నిధులు ఇవ్వలేకపోయింది గత ప్రభుత్వం. ఎక్కడైనా గేట్ కొట్టుకుపోతే తక్షణమే ఏఈ, డీఈని డీమ్డ్ సస్పెన్షన్ చేస్తాం. డ్రోన్ లను పెట్టి కెనాల్స్, ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి. నదుల అనుసంధానం జరగాలి. ఏ ఒక్క వ్యక్తి తప్పు చేసినా, విఫలం అయినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది.

# వాలంటీర్ల్లూ.. అపోహలొద్దు!

- ఇచ్చిన మాటకు ఎన్డీయే కట్టుబడే ఉంది
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



**అమరావతి,మహానాడు:**
వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడే ఉందని సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. వాలంటీర్ల వ్యవస్థను ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేయనున్నట్టు ప్రచారంలోకి వస్తున్న కథనాలను ఖండిస్తూ.. సోమవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. వాలంటీర్ల భవిష్యత్ విషయంలో ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని మంత్రి ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన ఉద్యోగ భద్రత హామీ, మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాల విషయంలో తెలుగుదేశం పార్టీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. వాలంటీర్లు తమ భవిష్యత్‌పట్ల ఎలాంటి భయాందోళనలకూ గురికావాల్సిన పని లేదన్నారు. భయాందోళనలకు గురిచేసే ఎలాంటి తప్పుడు కథనాలనూ వాలంటీర్లు నమ్మవద్దని, కుట్రపూరిత కథనాలతో ఎన్డీయే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేసే దుష్ట చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ప్రభుత్వ సేవల ముసుగువేసి.. వాలంటీర్ వ్యవస్థను రాజకీయంగా వాడుకున్నది వైసీపీ పాలకులేనని దుయ్య బట్టారు. ఏడాది కాలంగా వాలంటీర్ సేవలను రెన్యువల్ చేయకుండా దగా చేసిన గత పాలకులు.. ఇప్పుడు వాలంటీర్ల భవిష్యత్‌నూ దెబ్బకొట్టేందుకు నిరాధార, కుట్రపూరిత కథనాలను ప్రచారంలోకి తేవడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. అంతేకాదు, ఎన్నికల సమయంలో వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం వాలంటీర్లచేత బలవంతంగా రాజీనామా చేయించి దగా చేసిన విషయాన్ని ఇక్కడ మర్చిపోకూడదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక విధాలుగా వాలంటీర్ వ్యవస్థకు హామీలిచ్చినా.. వైసీపీ పాలకులు మాయచేసి, రెచ్చగొట్టి రాజీనామాలు చేయించి.. వాలంటీర్ల భవిష్యత్‌ను అయోమయంలోకి నెట్టడం వెనుక గత పాలకుల కుట్ర దాగివుందన్న విషయాన్ని వాలంటీర్లు గ్రహించాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడివుండే తెలుగుదేశం పార్టీ.. వాలంటీర్లకు ఎలాంటి అన్యాయం చేయదంటూనే, ప్రజా ప్రభుత్వంపై అక్కసుతో వైసీపీ పార్టీ ప్రచారంలోకి తెస్తున్న నిరాధార కథనాలు నమ్మి వాలంటీర్లు భయాందోళనలకు గురికావొద్దని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# మిషన్ లైఫ్‌లోనూ ఆంధ్రప్రదేశ్ 'లీడర్'

- ఇంధన సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణలో ట్రెండ్ సెట్టర్‌గా మారుతాం
- జీవన ప్రమాణాలు పెంపొందించడంలో నంబర్ వన్‌గా నిలిచేందుకు కృషి
- స్థిరమైన జీవన ప్రమాణాలు, ఇంధన భద్రతని ప్రోత్సహించేలా మిషన్ లైఫ్
- పునరుత్పాదక ఇంధనవనరులు, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణహిత పర్యాటక రంగం,ఇంధన సామర్థ్యంలో ఉపాధి అవకాశాలు సృష్టిస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వృద్ధి
- స్థానికంగా ఉపాధి అవకాశాలు, ఆర్థిక వృద్ధికి మిషన్‌లైఫ్ తోడ్పాటు
- ఏపీలోని ప్రతి ప్రాంతానికి మిషన్‌లైఫ్ చేరుకోవడం లక్ష్యం
- అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రజలకు 24/7 నాణ్యమైన విద్యుత్ సరఫరా చెయ్యడమే సీఎం చంద్రబాబు ప్రధాన లక్ష్యం
- 2014 నుంచి ఇంధన సామర్థ్య కార్యక్రమాలకు ఏపీ మార్గదర్శకత్వం వహించింది
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్

**అమరావతి,మహానాడు:**
సుస్థిర జీవన ప్రమాణాలు పెంపొందించడంతో పాటు ఇంధన సామర్థ్యంలో సరికొత్త కొత్త ప్రమాణాలను నెలకొల్పేందుకు భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీఈఈ) అమలు చేస్తున్న మిషన్ లైఫ్ కార్యక్రమంతో ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది.

అత్యంత ప్రతిష్టాత్మక మిషన్ స్థిరమైన జీవన విధానాలను పెంపొందించడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, ఇంధన భద్రతను నిర్ధారించడం మరియు ప్రజల మొత్తం జీవన నాణ్యతని పెంపొందించేందుకు సిద్ధమవుతోంది. మిషన్ లైఫ్ అమలులో దేశంలోనే ట్రెండ్ సెట్ చేసే దిశగా ఏపీ మార్గదర్శిగా మారనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు.

బీఈఈ, విద్యుత్‌మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం తరఫున ఏపీలో మిషన్ లైఫ్ అమలు చేసేందుకు అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులపై సమగ్ర నివేదికని బీఈఈ దక్షిణాదిరాష్ట్రాలు, యూటీ మీడియా అడ్వైజర్ ఎ.చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి సీఎస్ నీరభ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఇంధన శాఖ కార్యదర్శి కె.విజయానంద్ సహకారం అందించారు.

### మిషన్‌లైఫ్‌కు రాష్ట్రాలకు సారథిగా ఏపీ..

పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మిషన్ లైఫ్ కార్యక్రమం అమలులో అన్ని రాష్ట్రాలకు సారథ్యం వహించేందుకు ఆన్ధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని నీరభ్‌కుమార్ ప్రసాద్ పునరుద్ఘాటించారు. ప్రపంచానికి ఎంతో అవసరమైన, అత్యంత కీలకమైన మిషన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి బీఈఈ, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు నిరంతరం మద్దతునందించేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు.

విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రం గణనీయమైన ప్రగతి సాధించిందని తెలిపారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మొట్టమొదటిసారిగా ఉజాలా స్కీమ్ ద్వారా రికార్డు స్థాయిలో 2 కోట్ల ఎల్ఈడీ వీధి దీపాల్ని అతి తక్కువ ధరకు అందించే కార్యక్రమానికి ఏపీలో శ్రీకారం చుట్టారు. అనంతరం.. విశాఖలో ఎల్ఈడీ వీధి దీపాలు, ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించే వ్యవసాయ పంపుసెట్స్, ఈ.మొబిలిటీ లెర్నింగ్ మొదలైన ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలకు సీఎం శ్రీకారం చుట్టారన్నారు.

2016-17 ఆర్థిక సంవత్సరంలో వరల్డ్ బ్యాంక్ ఎనర్జీ ఎఫిషియన్సీలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నంబర్‌వన్ ర్యాంక్ సాధించి ప్రపంచ దృష్టిని ఆకర్షించిన విషయాన్ని ప్రధాన కార్యదర్శి హైలైట్ చేశారు. ఆ సమయంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగిన పెట్టుబడులు సదస్సులు, పారిశ్రామిక సదస్సుల్లో ఏపీ నంబర్ వన్ ర్యాకింగ్ సాధించే విషయం ప్రధాన చర్చనీయాంశంగా మారిందని సీఎస్ వివరించారు. మిషన్‌లైఫ్ ఈ ప్రయత్నాలన్నింటినీ మరింత ముందుకు తీసుకెళ్తుందనీ.. సుస్థిర అభ్యాసాల్ని ప్రోత్సహిస్తూ.. ఇంధన వనరుల పరిరక్షణలో రాష్ట్ర నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందని నీరభ్‌కుమార్ అన్నారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యుత్..

అంతర్జాతీయ ప్రమాణాలతో 24/7 నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడంలో, ఆర్థిక వృద్ధికి దోహదపడుతూ... జీవన ప్రమాణాలను పెంపొందించే ఇంధన భద్రతకు భరోసా కల్పించడంలో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ 1గా నిలపడమే సీఎం చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మక లక్ష్యమని నొక్కి వక్కాణించారు.

ఇది దేశంలోని మిగిలిన వారు అనుసరించడానికి ఒక బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల అమరావతిలో మిషన్ లైఫ్ పోస్టర్‌ను విడుదల చేయడం




కొత్తఒరవడికి సంకేతాన్నిచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, బీఈఈ మధ్య ఈ సహకారం.. ఆరోగ్యకరమైన, మరింత సుస్థిరమైన రాష్ట్రం వైపు నడిపిస్తూ దేశంలోని అన్ని ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆదాయం.. ఉపాధి..జీవ వైవిధ్యం..

'ప్రకృతి రక్షిత.. రక్షితః..' అనే సూత్రం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన ఈ మిషన్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి మూలకు చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకుందని ఇంధన శాఖ స్పెషల్ సీఎస్ విజయానంద్ అన్నారు. ప్రకృతిని రక్షించే వారిని.. ప్రకృతే సంరక్షిస్తుందనీ.. అదేవిధంగా.. మిషన్‌లైఫ్ కార్యక్రమాలు ఆరోగ్యం, ఆర్థిక, పర్యావరణ పరిస్థితుల్ని మెరుగుపరుస్తూ జీవన ప్రమాణాలు గణనీయంగా పెంచేందుకు దోహదపడతాయన్నారు.

ప్రజల దైనందిక జీవితంలో పర్యావరణ అనుకూల పద్ధతుల్ని అవలంబించేలా ప్రోత్సహిస్తోంది. సమష్టిగా గణనీయమైన వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ ముప్పు నుంచి విశ్వాన్ని రక్షించేలా సహకరిస్తుంది. పునరుత్పాదక ఇంధన వనరులు, వ్యర్థాల నిర్వహణ, ఇంధన సామర్థ్యం, పర్యావరణ పర్యాటకం తదితర రంగాలలో ఉద్యోగాలను సృష్టించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపుతుంది.

తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంపొందించడమే కాకుండా.. ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది. స్థిరమైన అభ్యాసాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, సర్వీసులకు డిమాండ్ పెరుగుతుంది. చిన్న వ్యాపారాలు, స్థానిక మార్కెట్‌లకు సంపూర్ణ మద్దతుని అందిస్తుంది. అదనంగా, మిషన్ గ్రీన్ టెక్నాలజీల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే కాకుండా.. స్థానిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లకు సహాయం చేస్తుంది. మిషన్ లైఫ్ ద్వారా నడిచే ఎకో- కాన్షియస్ టూరిజం సహజ వనరులు, జీవవైవిధ్యాన్ని కాపాడుతూ స్థానిక కమ్యూనిటీలకు ఆదాయాన్ని కూడా పెంచనుంది.

### చిన్న మార్పులు.. గొప్ప లక్ష్యాలు..

దైనందిక జీవితంలో.. మిషన్‌లైఫ్ సూచించిన చిన్న చిన్న మార్పులు చేస్తే.. గొప్ప గొప్ప లక్ష్యాలకు చేరువకానున్నామని బీఈఈ దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల .మీడియా సలహాదారు ఎ.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వ్యక్తులు, సంఘాలు, సంస్థలు సులభంగా అమలు చేసేలా 75 వ్యక్తిగత చర్యలను మిషన్ లైఫ్ వివరిస్తోందని అన్నారు.

ఎల్ఈడీ బల్బులను ఉపయోగించడం, ప్రజా రవాణా, స్వల్ప దూర ప్రయాణాలకు సైకిళ్లు, సీఎన్‌జీ, ఈవీ వాహనాలు, కార్‌పూలింగ్ తదితర పద్ధతులు వినియోగించడం, సోలార్ విద్యుత్ వినియోగం.. ఇలాంటి ఎన్నో పద్ధతుల్ని పాటించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ని మరింత సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు భరోసానిచ్చే రాష్ట్రంగా నిర్మించుకోగలమని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం, బీఈఈ మధ్య ఈ సహకారం పచ్చదనం, ఆరోగ్యకరమైన, మరింత స్థిరమైన రాష్ట్రం వైపు ఒక ముఖ్యమైన అడుగు వేసినట్లని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఏపీఎస్ఈసీఎం సీఈవో కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. వాతావరణ మార్పులను పరిష్కరించడంలో భావితరాలకు పర్యావరణహిత ప్రపంచాన్ని అందించవచ్చని తెలిపారు

జనం గుండె చప్పుడు
మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 06, ఆగస్టు 2024

# నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించాలి

- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- పెంట్లవెల్లి లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్,మహానాడు:**

కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. పెంట్లవెల్లి కేజీబీవీలో కలుషిత ఆహారం - విద్యార్థినిలకు అస్వస్త ఘటనను మంత్రి జూపల్లి సీరియస్‌గా తీసుకున్నారు.

దీన్ని దృష్టిలో ఉంచుకుని సోమవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కేజీబీవీ పాఠశాలల విద్యార్థినులు, బోధన, బోధనేతర సిబ్బందికి అవగాహన సదస్సులో మంత్రి జూపల్లి పాల్గొని దిశానిర్దేశం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, లేకపోతే సంబంధిత అధికారులు, బియ్యం, పప్పులు, ఇతర వంట సామాగ్రిని, కూరగాయాలు సరఫరా చేసే అధికారులు, ఎజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

విద్యార్థినులకు కేవలం తరగతి పాఠాలే కాక వ్యక్తిత్వ వికాసం నేర్పించడం, ఆటలు, ఆర్ట్స్, క్రాఫ్ట్‌లో ప్రోత్సహించాలని. వారిపై ఎలాంటి ఒత్తిడి ప్రభావం లేకుండా తీర్చిదిద్దాలని, ప్రతి విద్యార్థినిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇంట్లో పిల్లలను ఎలాగైతే శ్రద్ధగా చూసుకుంటామో ఇక్కడ ఉన్న పిల్లలను కూడా మీ పిల్లలుగా భావించి అంతే జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.


ప్రభుత్వ మెనూ ప్రకారం శుచి అయిన పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కాలం పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన విద్య, వసతి, పౌష్టిక ఆహారం అందిస్తోందని, విద్యార్థినిల విద్యా ఆరోగ్యం పట్ల రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు.

నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించే నిధులను పాఠశాలలు, హాస్టల్స్‌లో మెరుగైన సౌకర్యాల కోసం కేటాయిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. కలుషిత నీరు, పురుగుల బియ్యం, కుళ్లిపోయిన కూరగాయాలు సప్లై చేసే ఎజెన్సీలపై ఎందుకు చర్యలు తీసుకోరు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటిని శుద్ధి చేయాలని, టెస్టింగ్ మిషన్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన చోట త్వరలోనే ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

వసతి గృహంలో సౌకర్యాలపై మంత్రి జూపల్లి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సురక్షిత మంచి నీళ్ళు వస్తున్నాయా? లైబ్రరీలో పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయా అని ఆరా తీశారు. విద్యార్థులు లక్ష్యానుగుణంగా విద్యను అభ్యసించాలని, ఆలోచన తీరు కూడా గొప్పగా ఉండాలని.. అప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం లభిస్తుందని మార్గనిర్దేశం చేశారు.

చదువుకు వయసుతో సంబంధం లేదని, అది నిరంతర ప్రక్రియ అని, సమాజంలో పది మందికి ఉపయోగపడే విధంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని హితబోధ చేశారు. కేజీబీవీల్లో ఏమైనా సమస్య ఉంటే నేరుగా తనకు గాని, కలెక్టర్‌కు కానీ ఫోన్ చేయాలని చెప్పి... తన నంబర్ ను విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బదావత్ సంతోష్, విద్యాశాఖ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇదో అవ్యవస్థ!



**ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని నిర్దేశించి ప్రకటించింది ఎవరు?**
జవాబు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ

**ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి భూములు ఇవ్వమని అడిగింది ఎవరు?**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ

**రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు మూడేళ్లలో న్యాయం చేస్తామని వాగ్దానం చేసింది ఎవరు?**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ.

**అమరావతి రాజధానికి పనికిరాదు అని జి ఎన్ రావు కమిటీ ద్వారా ప్రకటించింది ఎవరు?**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు రాజధానులు అవసరం అని బిల్లును శాసనసభలో శాసనం చేసింది ఎవరు?**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ.

**మూడు రాజధానులు నిర్మించడం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది ఎవరు?**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ

**మూడు రాజధానుల బిల్లును వెనక్కి తీసుకున్నది ఎవరు??**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ

**రాజధాని ప్రాంతాన్ని సిఆర్డిఏగా చట్టం చేసింది ఎవరు??**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ.

**సి ఆర్ డి ఏ ను రద్దు చేసింది ఎవరు??**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ

**సి ఆర్ డి ఏ ను ఏఎంఆర్డిఏగా మార్చింది ఎవరు??**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ

**ఏఎమ్ఆర్డిఏను రద్దు చేసింది ఎవరు?**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ.

**భూములు ఇచ్చిన రైతులకు ఇవ్వాల్సిన కవులును ఇవ్వకూడదని న్యాయస్థానంలో వాదించింది ఎవరు?**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ

**భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలలోని న్యాయం అడిగిన మహిళలను గొడ్డును బాదినట్టు బాది హింసించింది ఎవరు?**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ

**న్యాయం కోసం రైతులు చేసిన న్యాయపోరాటాన్ని న్యాయవాదులను పెట్టి వ్యతిరేకంగా వాదించింది ఎవరు?**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ...

**రాజధాని నిర్మాణానికి భూముల అవసరం లేదని రైతులకు వెనక్కి ఇచ్చి ఆర్డర్లు చేసింది ఎవరు?**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ

**ఆంధ్రప్రదేశ్ రాజధానిని విశాఖకు తరలిస్తున్నామని ప్రకటించి ఆర్డర్లు ఇచ్చింది ఎవరు???**
జవాబు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ

**మళ్లీ రాజధానికి భూములు ఇవ్వమని అడుగుతున్నది ఎవరు???**
జవాబు: మళ్లీ అదే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ..

ప్రతి అంశం మీద ప్రభుత్వం వ్యవస్థ సంతకం కూడా ఉంది...

కోతులు చేసే సర్కస్‌లో కూడా ఈ ఇలాంటివి చూడలేము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన రాజకీయ నాయకులు, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న సర్కస్‌కి జనం ఎందుకు బాధను అనుభవించాలి అని ప్రశ్నిస్తే?

ఇలాంటి వ్యవస్థను చూసి జాలి పడటం తప్ప చేయగలిగింది ఏమీ లేదు.

**- వెలగపూడి గోపాలకృష్ణ**

# ముగిసిన టెట్ దరఖాస్తుల స్వీకరణ

- పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు

**అమరావతి,మహానాడు:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించడానికి ముందుగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఈ నెల మూడవ తేదీతో ముగిసింది. ఈ టెట్ పరీక్షలకు అధిక సంఖ్యలో 4,27,300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో పేపర్ 1-ఎకు 1,82,609 మంది, సెకండరీ గ్రేడ్ టీచర్ ప్రత్యేక విద్య పేపర్ 1- బికు 2,662 మంది దరఖాస్తు చేసుకున్నారు.

స్కూల్ అసిస్టెంట్ టీచర్ విభాగంలో పేపర్ 2-ఏ లాంగ్వేజెస్‌కు 64,036 మంది మాథ్స్ అండ్ సైన్స్‌కు 1,04,788 మంది దరఖాస్తు చేసుకోగా సోషల్ స్టడీస్ లో70,767 మంది దరఖాస్తు చేసుకున్నారు. స్కూల్ అసిస్టెంట్ టీచర్ ప్రత్యేక విద్య పేపర్ 2-బి విభాగంలో 2438 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.



# రాష్ట్రానికి శనిలా దాపురించారు..

- ఐదేళ్లు రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చారు
- పదవి పోయాక నీతులు చెబుతూ డ్రామాలాడుతున్నారు
- గత ఐదేళ్ల పాలనలో జరిగిన హింసకు పేర్ని నాని సమాధానం చెప్పాలి
- వైసీపీ నేతలంతా కలిసి రాష్ట్ర మంతా పొర్లు దండాలు పెట్టినా ప్రజలు క్షమించరు
- గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,మహానాడు:**

వెయ్యి గొడ్లను తిన్న రాబందు నీతులు చెప్పినట్లుంది పేర్ని నాని మాటలు వింటుంటే. ఐదేళ్లు దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాల్లో పైశాచికానందం పొందిన వైసీపీ బ్యాచ్ ఇప్పుడు నీతులు చెబుతూ, రాజ్యాంగం గురించి, ప్రజల గురించి మాట్లాడుతున్నారు. తోట చంద్రయ్యను నడిరోడ్డుపై పీక కోసి చంపారు.

అబ్దుల్ సలాం కుటుంబంతో సహా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మాస్కు అడిగిన డా.సుధాకర్‌ను నిరోడ్డుపై పెడరెక్కలు విరిచి కొట్టారు. మద్యం గురించి ప్రశ్నించిన విక్రమ్‌ను చంపారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకున్న వరప్రసాద్‌కు గుండుకొట్టారు. ఇలా చెప్పుకుంటూ పోతే.. ఐదేళ్ల వైసీపీ పాలనంతా ప్రజకు క్షణమో గండంలా గడిచింది.

న్యాయం చేయమన్న అమరావతి రైతులు, మహిళలపై దాడులు చేశారు. పల్నాడులో ఎన్నికల పరిశీలనకు వెళ్లిన టీడీపీ నేతలు బొండా ఉమ, బుద్దా వెంకన్న, హైకోర్టు లాయర్‌ను చంపబోయారు. దేవాలయం లాంటి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపైకి గంజాయి ముఠాను పంపి దాడి చేశారు. ఐదేళ్లలో దాదాపు 2వేల మంది తెలుగుదేశం పార్టీ నేతల్ని అత్యంత కిరాతకంగా హత్య చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నాని ప్రజలు చెబుతుంటే.. వైసీపీ నేతలు భరించలేకపోతున్నారు.

రోజుకో కుట్రతో కూటమి ప్రభుత్వంపై నిందలేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. తప్పు చేసిన అధికారుల్ని చట్టం ప్రకారమే శిక్షిస్తామని నారా లోకేశ్ ప్రకటించిన నాటి నుండి పేర్ని నాని లాంటి అరాచ శక్తుల గుండెల్లో వణుకు మొదలైంది.

అందుకే రెడ్ బుక్ చూసి వణుకు తున్నారు. ఇప్పటికైనా పేర్ని నాని చేసిన తప్పులకు ప్రజల్ని క్షమాపణలు కోరితే మంచిది. ఇంకా నీతి లేని రాజకీయాలను నమ్ముకుంటే ప్రజలే తిరుగుబాటు చేస్తారని గుర్తుంచుకోవాలి,

# ఏ మున్సిపాల్టీలోనూ చెత్త కనపడటానికి వీల్లేదు

- అన్నా క్యాంటీన్లు స్వయం సమృద్ధి సాధించేలా చూడండి
- టీటీడీ నిత్యాన్నదానం తరహాలో ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేద్దాం
- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలో ఏ మున్సిపాల్టీలో కూడా చెత్త కనపడటానికి వీల్లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అంటువ్యాధుల పట్ల శ్రద్ధ కనబరచాలన్నారు. క్రమం తప్పకుండా నీటి పరీక్షలు నిర్వహించడంతో పాటు దోమల బెడద నివారించడానికి డ్రోన్ సహకారం తీసుకోవాలని సూచించాలి. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు స్వయం సమృద్ధితో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ఇచ్చిన విరాళాలతో రూ.వెయ్యి కోట్ల కార్పస్ ఫండ్స్ ఏర్పాటు చేసి టీటీడీ నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.

అలాగే అన్నా క్యాంటీన్లు కూడా దాతల నుంచి విరాళాలు సేకరించి స్వయం సమృద్ధి సాధించి నిర్వహణ జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దాతలకు స్ఫూర్తి కలిగించేలా ఈ కార్యక్రమాన్ని ఏవిధంగా ముందుకు తీసుకెళ్లితే బాగుంటుందో వినూత్న ఆలోచనలతో అధికారులు ముందుకు రావాలని కోరారు.

### స్వచ్ఛ భారత్ యూసీ సర్టిఫికెట్లు ఇవ్వండి

స్వచ్ఛ భారత్ నిర్వహణలో ఒకప్పుడు మనం ముందున్నామని గత ఐదేళ్లలో ఈ పథకం కింద రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులు ఏమయ్యాయో కూడా తెలీని పరిస్థితి నెలకొందన్నారు. ఢిల్లీకి వెళితే కేంద్రం చేసే ప్రధాన ఫిర్యాదు ఏంటంటే స్వచ్ఛ భారత్‌కు మేం ఇచ్చిన డబ్బులకు ఇప్పటి వరకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వలేదు అంటున్నారని, జిల్లా కలెక్టర్లు వెంటనే ఈ యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఇచ్చేలా తమ తమ జిల్లాలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని తాను ఏనాడో చెప్పానని, ఇప్పుడు ఎన్నో ప్రైవేటు సంస్థలు చెత్తను విద్యుత్తుగా మార్చి మనకు డబ్బులు చెల్లించడానికి ముందుకొస్తున్నాయని దాన్ని సమర్ధవంతంగా వినియోగించుకోవాలన్నారు. అన్ని మున్సిపాల్టీల్లో చెత్త సేకరించి, దాని నుంచి విద్యుత్తు తయారీ దిశగా అడుగులు వేయాలన్నారు. దీనికోసం గతంలో తాము ప్రవేశపెట్టిన పద్ధతులను పునరుద్ధరించాలని సూచించారు.

### అమరావతిలో పీపీపీ విభాగం

రహదారుల నిర్వహణ పీపీపీ విధానంలో ప్రవేటు సంస్థలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనివల్ల ఆ రహదారిని వారు సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా రోడ్డు మీద గుంతలు పడినా ఎప్పటికప్పుడు ఆ గుంతలను పూడ్చి మరమ్మతులు చేస్తారన్నారు.

పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్‌కు ఆకాశమే హద్దు అన్నారు. అమరావతిలో ప్రత్యేకించి ఒక పీపీపీ విభాగం ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాల్లో పీపీపీ మోడల్ లో ఏదైనా పని చేయాలంటే ఈ విభాగాన్ని సంప్రదించి వారి నుంచి సలహాలు సూచనలు కూడా పొందవచ్చని తెలిపారు. పేదలకు రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని ఎన్నికల్లో మాటిచ్చామని ఆ దిశగా ఈ ఆరోగ్య బీమా నిర్వహణ దేశంలోనే అత్యంత బెస్ట్ మోడల్‌గా ఉండాలన్నారు.

నాడు తాము వైద్య రంగంలో పీపీపీ మోడల్‌లో చేపట్టిన చర్యల్లో భాగంగా మెడ్ టెక్ ఏర్పాటు చేస్తే అది ఇప్పుడు దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉందన్నారు. అధికారులందరూ వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సంక్షోభం అనేది ఒక అవకాశమన్నారు.

# తెలుగు విశ్వ విద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు

- సోమనాథ కళా పీఠం విజ్ఞప్తి

**పాలకుర్తి,మహానాడు:**

తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని ఇటీవల శాసనసభలో ప్రస్తావించింద్రు.

తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుంచీ తెలంగాణవాదులు ఈ విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బలంగా కోరుతున్నరు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకోగలరని పీఠం విశ్వాసం వ్యక్తం చేసింది. సురవరం ప్రతాపరెడ్డి పేరును పాలమూరు విశ్వవిద్యాలయానికి పెట్టవచ్చునని సూచించింది.

సాహిత్యాభిమానులు, సబ్బండ వర్గాలు, సమస్త రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి తెలియ చెప్పి తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టించాలని పీఠం పిలుపు నిచ్చింది.

సమావేశంలో గౌరవ సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్ రావు, అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సహాయ కార్యదర్శులు జక్కుల రవీందర్, మామిండ్ల రమేశ్ రాజా, కోశాధికారి రాపాక విజయ్, కార్యవర్గ సభ్యులు గుమ్మడిరాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు, రాపాక రమేశ్, బజ్జూరి వేణు గోపాల్, మేరుగు మధుసూదన్ పాల్గొన్నరు.



జనం గుండె చప్పుడు
మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 06, ఆగస్టు 2024

# బంగదేశంపై మళ్లీ బెంగ

- బంగ్లాదేశ్ ప్రధాని ప్రధాని హసీనా రాజీనామా

ఢిల్లీ,మహానాడు:

పరిణామాలు వేగంగా మారుతున్నాయి. బంగ బంధు ముజ్బూర్ రెహమాన్ కుమార్తె, ఆరోజు జరిగిన ముష్కరులు జరిపిన దారుణ కాండలో చనిపోకుండా మిగిలిపోయి ఉన్న వారసురాలు షేక్ హసీనా వాజేద్ ప్రస్తుత ప్రధానమంత్రిగా ఉన్నారు. మన ఇండియాకు చాలా దగ్గరి సోదరిగా/ ఆత్మీయురాలిగా పేరుపొందారు.

ఆవిడ హయాంలోని ఆ దేశానికి అనుకూలంగా అనేక నిర్ణయాలు మన దేశం కూడా తీసుకుంది. భూభాగం కూడా వారికి లాభం జరిగేటట్లు వ్యవహరించింది. రెండు దేశాల మధ్యన అలా ఉండాల్సిన మంచి బంధాల గురించి ఆ నిర్ణయం తీసుకున్నారనీ భారత ప్రభుత్వంలోని పెద్దలు నాడు వివరించారు.

ఆవిడ మీద భయంకరమైన అసమ్మతి చాలా కాలంగా ఉంది. ఇస్లామిక్ తీవ్రవాదాన్ని ఆవిడ చాలావరకు అణిచివేశారు. ఆ గ్యాంగులు అలాగే సహజంగా యాంటీ ఎస్టాబ్లిష్మెంట్ కు వ్యతిరేకంగా ఉండే వర్గాలన్నీ ఒకటయ్యాయి . 1970లలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాల్లో అమరులైన త్యాగాలు చేసిన వాళ్ల కుటుంబాలకు 30% ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెట్టడంపై యాంటీ రిజర్వేషన్ ఉద్యమం జూలై నెలలో ఊపందుకుంది.

జులై 16 జరుగుతున్న గొడవల్లో దాదాపు 300 మంది చనిపోయారు, 1500 మంది గాయాల పాలయ్యారు. నేడు ఏకంగా ప్రధానమంత్రి నివాసం మీదే అల్లరి మూకలు దాడి చేయడం పుస్తకాలు, సామాన్లు ఎత్తుకుపోవటం ఇవన్నీ జరిగాయనీ, దాంతో తన సోదరితో సహా ప్రధానమంత్రి ఆర్మీ హెలికాప్టర్లో వేరే చోటికి వెళ్లిపోయారని వార్తలు వచ్చాయి. రాజీనామా చేశారని అంత ముందే వార్తలు వచ్చాయి. ఇప్పుడు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ ఉన్న వకార్ ఉర్ జమాన్ నేతృత్వంలో ఆ దేశంలో సైనిక పాలన పెట్టటానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నట్టు తెలుస్తుంది.

ఆయన మామ కూడా 1997 నుంచి 2000 సంవత్సరం వరకు బాంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ చేశారు. వారు హసీనాకు దగ్గర బంధువులు. ఇక జియావుర్ రహిమాన్ భార్య ఖలేదా జియా 1991 నుంచి 96, 2001 నుంచి 2006 అనగా పది సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేశారు. ఆవిడ నేషనలిస్టిక్ పార్టీకి కూడా ఇండియా అంటే ఎందుకో పడదు. పాకిస్తాన్ అనుకూల శక్తులు చాలా భయంకరంగా పొంచి ఉన్నాయి.

బంగ్లాదేశ్ తో ఉన్న బోర్డర్ చాలా సున్నితమైనది. మనం దాన్ని కాపాడటం చాలా కష్టం. 1970లో దాదాపు కోటి మంది శరణార్థులు మన దేశానికి రావడం జరిగింది. అప్పటి ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అనేకసార్లు భుట్టో కి చెప్పినా వినని కారణంగా, మన దేశం మీద విద్వేషం పెంచుతున్న కారణంగా మన దేశ సరిహద్దులకే భంగకరంగా ఉండే పరిస్థితి వచ్చినందువలన.. బంగ్లాదేశ్ కి సైన్యాన్ని నడిపించి ఆ దేశాన్ని పాకిస్థాన్ కబంధహస్తాల నుంచి విముక్తి చేసి ఆ దేశానికి స్వాతంత్రం ఇచ్చారు.

దాంతో రగులుకుపోయిన పాకిస్థాన్ యుద్ధం చేసినా వాళ్ళ పీచము అనిచి ఇండియాని ఉన్నతంగా నిలిపారు. అదే స్ఫూర్తితో సిక్కింపై కూడా కుట్రలు చేస్తున్న దాన్ని ఛేదించి ఆ సిక్కిం రక్షిత దేశాన్ని ప్రజాస్వామ్యయుతంగా మనదేశంలో కలుపుకున్నారు.




అప్పటినుంచి బంగ్లాదేశ్ లో పొంచి ఉన్న ఇండియా వ్యతిరేకులు ఎప్పుడెప్పుడు అని ఆదును చూస్తున్నారు.

ఇప్పుడు ఇండియా చాలా కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. బంగ్లాదేశ్ per capita income, అలాగే గార్మెంట్స్ ఎక్స్పోర్ట్స్ ఎంత అద్భుతంగా పెరిగాయో గత పదిహేనెళ్లల్లో జనాలకు తెలుసు. కానీ భావోద్వేగాలు ఉన్నప్పుడు వాస్తవాలు అర్థం కాదు. మరో పక్క దుర్మార్గమైన చైనా ప్రభుత్వం అనేక కుట్రలతో పొంచి ఉంది, ఇప్పటికే బాంగ్లాదేశ్ లో కొంత వేలు పెట్టి ఉంది.

మన తెలుగువారికి ఆ బెంగాలీయులకి ఎందుకనో చాలా సాపత్యాలు ఉన్నట్లు నాకు అనిపిస్తుంది. ఈ సున్నిత పరిస్థితులలో మన దేశం మంచి నిర్ణయం తీసుకుంటుందని ఈ విషయంలో మన ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఈ విషయంలో మనందరం అండగా ఉండాలి. మన దేశ సార్వభౌమత్వానికి భంగకరంగా ఏమి జరిగినా ఊరుకోకూడదు. బంగ్లాదేశ్ లో కూడా ప్రజాస్వామ్యం ఉండాలి, మత తీవ్రవాదం అసలు ఉండకూడదు



# ఆదరణ పనిముట్లు సత్వరమే పంపిణీ చేయాలి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
- రానున్న రోజుల్లో చేనేతలను ఆధునీకరిస్తాం
- రైతులకు 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లింపు...
- నాణ్యమైన ధాన్యం సంచులు రైతులకు అందాలి
- రేషన్ పంపిణీలో అక్రమాలు అరికడతాం
- క్షేత్రస్థాయికి వెళ్లే అంగన్వాడీ సూపర్ వైజర్లకు టీఏలు
- జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి,మహానాడు:

బీసీల్లో వారసత్వంగా వచ్చే వృత్తులను ప్రోత్సహించడానికి గతంలో ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించాం. కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా పనిముట్లు లబ్ధిదారులకు అందించకుండా పక్కనబెట్టింది. అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు చిత్తూరు, అల్లూరి సీతారామరాజు మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో పనిముట్లు పంపిణీ చేయలేదు. వాటిని వెంటనే లబ్ధిదారులకు అందించాలి.

2014-19 మధ్య పలు చోట్ల బీసీ భవనాలు నిర్మించతలపెట్టాం. వాటిని కూడా గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. సాధ్యమైనంత త్వరగా ఆ బీసీ భవనాలు పూర్తి చేయాలి.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సామాజిక న్యాయం జరగాలి. మొన్నటి ఎన్నికల్లో మేము కూడా సోషల్ రీ ఇంజనీరింగ్ నిర్వహించాం. చట్ట సభల్లోకి రాని కులాలు ఇంకా ఉన్నాయి. మేము చేపట్టిన సోషల్ రీ ఇంజనీరింగ్ వల్ల రజిక సామాజిక వర్గానికి చెందిన వారిని మొదటి సారి అసెంబ్లీకి తీసుకొచ్చాం. అన్ని విధాలా ఇంకా కొన్ని కులాలు వెనకబడి ఉన్నాయి. వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. గతంలో ఎస్టీల కోసం మేము చైతన్యం అనే కార్యక్రమం నిర్వహించాం. అరకు కాఫీని ప్రమోట్ చేసి దేశంతో పాటు ప్యారిస్ లో కూడా అమ్మకాలు చేశాం. అరకు కాఫీని ప్రమోట్ చేసేందుకు నాంది ఫౌండేషన్ ద్వారా కృషి చేశాం.

ఎస్సీ, బీసీల వద్ద భూములు తక్కువగా ఉన్నాయి. వారిని సాధికారత సాధించాలి.బీసీలకు వారసత్వంగా కొన్ని వృత్తులు ఉన్నాయి. వారిని మోడరైజేషన్ వైపు మళ్ళించవచ్చు. గౌడ, ఈడిగ సామాజికవ వర్గం వారు కల్లు విక్రయిస్తారు. అందుకే వారికి 15 నుండి 20 శాతం వరకు షాపులు కేటాయించ గలిగితే ఆర్థికంగా బలపడతారు.

ప్రస్తుతం చేనేత వస్త్రాలకు మళ్లీ ప్రాధాన్యం వస్తోంది. ఆధునీకరణ జోడిస్తే ఆర్థికంగా ఆయా వర్గాలను ఏ విధంగా పైకి తీసుకురావచ్చో కలెక్టర్లు, సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలి.ముస్లింలలో కూడా పేదరికం ఎక్కువగా ఉంది. ఎక్కువ మంది ఆటో మొబైల్ రంగంలో ఉన్నారు. వారికి చేయూతనిస్తే ఆర్థికంగా బలోపేతం అవుతారు.

ఫ్యామిలీ, విలేజ్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ఏర్పాటు చేయాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీల్లో అక్షరాస్యత పెంచాలి. ప్రస్తుతం ఆ వర్గాల తలసరి ఆదాయం ఎంత ఉంది...పెంచడానికి ఏం చేయాలో కూడా ఆలోచించాలి. గిరిజనుల్లో సంతోనోత్పత్తి రేటు రాష్ట్రంలో 1.7 ఉంది. మరణాల రేటులో జాతీయ స్థాయిలో 7.47 ఉంటే...ఏపీలో 6.7 శాతం ఉంది.

మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించి బరువు చిన్నారులు తక్కువ బరువుతో 29.6 శాతం మేర ఉన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ క్యాంపెయిన్ మోడ్ చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయి. అందరిలో అవగాహన తీసుకురావాలి. గతంలో సామూహిక సీమంతాలు నిర్వహించి దానికి తగ్గ ప్రాధాన్యత గురించి చర్చించేలా చేశాం.

సివిల్ సప్లై విధానం ద్వారా గతంలో ధాన్యం కొనుగోలు బాగుండేది. రైతులకు 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించాలి. గత ప్రభుత్వం లాగా గోతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని మళ్లీ తీసుకురాకూడదు. ఇచ్చిన గోతాలు కూడా చిల్లులు పడి ఉండి ధాన్యం పోకుండా నాణ్యమైనవి అందించాలి. సేకరించిన ధాన్యాన్ని ఇష్టమొచ్చిన రైస్ మిల్లింగ్ కు తీసుకెళ్లడానికి వీలు లేదు. ఎక్కడ పండించిన ధాన్యం అక్కడే దగ్గర్లోని రైస్‌మిల్‌కు తీసుకెళ్లే వెసులుబాటు రైతుకు కల్పించాలి.

మిల్లెట్స్ కు రానున్న రోజుల్లో మంచి డిమాండ్ ఉంటుంది. మిల్లెట్స్‌ను ప్రమోట్ చేయాలి. రేషన్ షాపుల్లో ప్రజల నచ్చిన విధంగా మాత్రమే రాగులు, సజ్జలు, ఇతర మిల్లెట్స్ విక్రయించాలి. ఒకప్పుడు రైతు బజార్ల పర్యవేక్షణ జాయింట్ కలెక్టర్ల ఆధీనంలో ఉండేవి. ద్రవ్యోల్బణంను తగ్గిస్తే నిత్యవసర సరుకుల ధరలు తగ్గుతాయి. ఇంకో జాయింట్ కలెక్టర్ ను రెవెన్యూ పర్యవేక్షణకు నియమించాలి.

ఇంటింటికీ రేషన్ పంపిణీ అంటూ వాహనాలు తీసుకొచ్చారు. వాటి కోసం రూ.2 వేల కోట్లు ఖర్చు పెట్టారు. రేషన్ పంపిణీ చేయడానికి 15 రోజుల పాటు ఇద్దరిని నియమంచి వారికి కూడా జీతం ఇచ్చారు. పంపిణీ పూర్తయ్యాక ఆ వాహనాలు మళ్లీ వేరే పనులకు ఉపయోగించుకున్నారు.

రేషన్ దుకాణాలకు రాలేని వారికి ఇంటింటి వెళ్లి ఇవ్వాలి. ఈ రేషన్ వాహనాలు ప్రవేశపెట్టిన తర్వాత రైస్ తీసుకోవడానికి వాహనం వచ్చే దాకా రోడ్లపై నిలబడాలి.

గతంలో వారికి అనుకూల సమయంలో వెళ్లి తెచ్చుకునేవారు. కాకినాడలో ఒకే ఫ్యామిలీలో సివిల్ సప్లై శాఖలో మూడు పదవుల్లో ఉన్నారు. ఎమ్మెల్యే, రైస్ మిల్లర్ల అసోషియేషన్, సంబంధిత శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో దొంగల చేతికి తాళాలు ఇచ్చినట్లు చేశారు. ఇలాంటి వాటిని ఇక నియంత్రించాలి. అంగన్వాడీ కేంద్రాల్లో న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటు చేయాలి. క్షేత్రస్థాయికి వెళ్లే అంగన్వాడీ సూపర్ వైజర్లకు టీఏలు అందిస్తాం.

# భూమి తీసుకుని డబ్బులు అడిగితే దాడులు చేశారు

- వైసీపీ నేతల అక్రమ కేసులతో ఇబ్బందులు పడుతున్నామంటూ వాపోయిన బాధితులు
- భూ కబ్జాలు, ఫించన్ తొలగింపుపై ఫిర్యాదులు స్వీకరించిన నేతలు
- ఆనారోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలు, ఉద్యోగాలకోసం వచ్చిన అనేక అర్జీలు
- ప్రతి అర్జీని పరిష్కరిస్తామని అర్జీదారులకు హామీ ఇచ్చిన నేతలు

మంగళగిరి,మహానాడు

అసమర్థ అరాచక అక్రమాల అనాలోచిత నిర్ణయాలకు పెట్టిన కోటగా నాటి తాడేపల్లి ప్యాలెస్ నుండి జరిగిన పాలనలో.. ప్రజల సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. బెదిరింపులు, భూ కబ్జాలు, దౌర్జన్యాలు దోపిడీలు రక్తపాతమే రాజ్యంగా జరిగిన నాటి పాలనలో రాబందుల నుండి బతికి బయట పడితే చాలురా దేవుడా అనుకొంటూ.. మౌనం వహించిన జనం ఓటైన తమ ఆయుదాన్ని ఎన్నికల్లో వాడి... నాటి పది తలల రాక్షసుడికంటే ఘోరమైన వైసీపీని వైనాట్ 175 అంటూ విర్రవీగిన అహంకారిని 11 సీట్లకు పరిమితం చేసి పాతిపెట్టారు.

నాడు రాక్షస వధతో పండుగలు జరుపుకున్న జనం వలే.. నేడు అరాచకమూకల పతనంతో ప్రజలు భయం వీడి.. నాటి బెదిరింపులు, భూ కబ్జాలు దౌర్జన్యాలపై వినతులతో తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేసి పరిష్కారం పొందేందుకు టీడీపీ కేంద్ర కార్యాలయానికి అర్జీదారులు తండోపతండాలుగా వస్తున్నారు. అందులో భాగంగా నేడు జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా, టీడీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత లు అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు.

గత పాలకులు ఇనుప కంచెలు కట్టుకుని నేటికి ప్రజలకు దూరంగా ఉంటుంటే.. అధికారంలో ఉన్న తాము ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ.. ప్రజల ప్రేమానురాగాలను పొందుతూ.. ప్రజలు కట్టే అభిమాన సంకెళ్లలకు బందిలై ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని టీడీపీ నేతలు అంటున్నారు.

తాడేపల్లి కొంపలో అడుగుపెడితేనే సెక్యూరిటీ గార్డులు తంతున్నారని... ఆ వీడియోలు వైరల్ అయ్యాయని.. నేడు టీడీపీ కార్యాలయానికి వెళితే సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకం ప్రజలకు వస్తోందని... అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలపరిష్కారానికి కృషిచేస్తామని నేతలు తెలిపారు.

నేడు ప్రజలకు టీడీపీ నాయకులంటే భరోసా ఇచ్చే నేతలుగా కనిపిస్తున్నారని.. టీడీపీ కార్యాలయాలకు స్వేచ్ఛగా రాగలుగుతున్నారని తెలిపారు. ఓడిపోవడంతోనే గత పాలకులు ప్రజలను వీడి పత్తాలేకుండా పోయారన్నారు. మేము ఓడినా గెలిచినా ప్రజలకోసం పనిచేసే నాయకులమని పేర్కొన్నారు. ప్రజలకోసం పనిచేసే నాయకులు ఎవరో... ప్రజలను హింసించి దోచుకుని దాచుకొని పారిపోయే నాయకులు ఎవరో ప్రజలే గుర్తించాలని కోరారు.

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి స్వాగ్రామంలో వైసీపీ నేతలు తన భూమిలోకి అడుగు పెట్టనివ్వడంలేదని... ఒక్క సంవత్సరానికి కౌలుకు ఇస్తే... నాలుగేళ్లు అయినా కౌలు చెల్లించకుండా.. భూమిలోకి




అడుగుపెడితే చంపేస్తామని బెదిరిస్తున్నారి బాధితురాలు పిన్నెబోయిన రవణమ్మ వాపోయింది. వైసీపీ నేతలు చంపేస్తారన్న భయంతో తాను మార్కాపురంలో తలదాచుకుంటున్నానని... దయ ఉంచి తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకుంది.. తన భూమిని విడిపించాలని కోరింది.

గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొమ్మూరు గ్రామానికి చెందిన మహ్మద్ ఖాశీం, షేక్ జిలాని, షేక్ అర్షతున్నీసాలు విజ్ఞప్తి చేస్తూ.. తాము టీడీపీకి చెందిన వారమని గత ప్రభుత్వ హయాంలో తమను ఇబ్బంది పెట్టి తమ భూములను లాక్కున్నారని.. దయ ఉంచి విచారణ చేపట్టి న్యాయాన్ని నిలబెట్టి తమ భూములను తమకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు జిల్లా కొండాపురం మండలం పార్లపల్లి గ్రామ పంచాయితీలో 17 ఎకరాల 80 సెంట్లు పశువుల పోరంబోకు భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారని పశువులకు మేతగా ఉపయోగపడే భూమిని వైసీపీ నేతలు కబ్జా చేయడంతో పశువుల మేతకు ఇబ్బందిగా ఉందని.. దయచేసి ఆ భూమిని కబ్జానుండి విడిపించాలని పార్లపల్లి గ్రామస్తులు పలువురు విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా అదే మండలానికి చెందిన భీమవరప్పాడు గ్రామంలో 36 ఎకరాల భూమిని ప్రైవేట్ కంపెనీ పేరుమీద రిజిస్టర్ చేసి అక్రమంగా వైసీపీ నేతలు సర్పంచ్ ఉప సర్పంచ్ లు అమ్మేశారని భీమవరప్పాడు గ్రామస్తులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో విదేశీ విద్యా కానుకకు అప్లికేషన్ పెట్టుకున్నా తాము టీడీపీ వారమని మంజూరు చేయలేదని... విద్యాకానుక వస్తుందన్న ఆశతో తన కొడుకు విదేశాల్లో చదువుకోసం వెళ్లాడని... విదేశీ విద్యాకానుక రాకపోవడంతో ఫీజుల భారం అధికంగా ఉందని... దయ చేసి తన కుమారిడికి విదేశీ విద్యాకానుకను ఇప్పించాలని విజయవాడకు చెందిన



పెంటినాయుడు విజ్ఞప్తి చేశాడు.

ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం ముసునూరుకు చెందిన మేడూరి స్వర్ణకుమారి విజ్ఞప్తి చేస్తూ... వైసీపీ నాయకుల అండతో తమ భూమిని ఆక్రమించుకున్నారని... పోలీసులు స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని... తాము ఎస్సీ కులానికి చెందిన వారం కావడంతో నాడు మమల్ని చెప్పులతో కొట్టి... నోటికొచ్చినట్లు బూతులు తిట్టారని.. నక్క వెంకన్న, రవిలపై ఎస్సీ ఎస్టీ కేసులతో పాటు... తమ భూమిని ఆక్రమణనుండి విడిపించి న్యాయం చేయాలని ఆమె కోరారు.

గత ప్రభుత్వ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వలన తామ భూమి ఇతరుల పేరు మీద ఎక్కిందని... దాన్ని కబ్జా చేసేందుకు వారు యత్నిస్తున్నారని.. పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన చింతల శేషగిరిరావు ఆవేదన వ్యక్తం చేశారు.. తమకు న్యాయం చేయాలని కోరాడు.

పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో ప్రభుత్వం భూమి డొంక పోరంబోకును పలువురు ఆక్రమించుకున్నారని... ఆ30 సెంట్ల విలువ దాదాపు 2 కోట్లు ఉంటుందని.దాన్ని ప్రభుత్వ స్కూల్ గ్రౌండ్‌కు ఉపయోగించాలని ఆవుల సాంబశివరావు విజ్ఞప్తి చేశాడు

తాము టీడీపీకి చెందిన వారమని తమ ఇళ్లపై అనేక సార్లు దాడులు చేసి కొట్టారని... నాడు కొండాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం గిట్టిగుండాల పాలెం ఎస్సీ కాలనీకి చెందిన పదర్ల సువర్ణమ్మ వాపోయారు. తమకు కొట్టిన వైసీపీనేతలపై కేసులేపెట్టి... పట్టించుకోని పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

తనను 2019 లో వైసీపీ నేతలు కిడ్నీప్ చేశారని.. ఆ కేసు రాజీకోసం అనేక అక్రమ కేసులు తనపై బనాయించారని.. దాంతో తాను చాలా ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చిందని... దయతో తనకు ఆర్థికసాయం చేయాలని కడప జిల్లా యర్రగుంట్ల మండలం వలసపల్లి గ్రామానికి చెందిన పద్మావతి విన్నవించారు.

వైసీపీ నేత మాజీ మంత్రి రోజా అనుచరుడు కన్నయ్య తనను రోకలి బండతో కొట్టడం వలన తీవ్ర గాయలై వెన్ను సమస్యతో బాధపడుతున్నానని.. టీడీపీ కార్యకర్త ముని శేఖర్ వాపోయాడు... తన ఆరోగ్య సమస్య పరిష్కారానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరాడు

2014 నుండి 2019 మధ్య చేసిన నీరు చెట్టు పనుల బిల్లులను వైసీపీ అధికారంలోకి వచ్చాక నిలిపేసిందని దాంతో తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయామని... అప్పుల పాలయ్యామని.. కావున వెంటనే నీరు చెట్టు బిల్లులు మంజూరు చేయాలని నెల్లూరు జిల్లా srపురం మండలానికి చెందిన పలువురు బాధితులు వాపోయారు.

పలువురు దివ్యాంగులు తమ సమస్యలపై ఫిర్యాదు చేయగా.. మరికొందరు తమకు ఇళ్లు లేదని ఇళ్లు ఇప్పించాలని వేడుకున్నారు. వృద్ధులు పింఛన్ లకోసం అర్జీలు అందించగా.. గత ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ ద్వారా పనులు చేసిన వారికి బిల్లులు రాలేదని పలువురు వినతులు అందించారు. జంగారెడ్డి గూడెం డివిజన్ పరిధిలో మరికొందరు నోటరి అడ్వకేటర్స్ రెన్యువల్ కొరకు విన్నవించుకొన్నారు. మరికొందరు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వ బెన్ఫిట్స్‌ను అందించాలని వేడుకోన్నారు. అంతే కాకుండా భూసమస్యలపై అనే ఫిర్యాదులు అందాయి.



తాను చదివిన ఐఐటీ మద్రాస్‌కు రూ. 228 కోట్ల భారీ విరాళం ప్రకటించిన తెలుగు ఎన్నారై కృష్ణ చివుకుల.. అమెరికాలో స్థిరపడిన ఆయనది ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల..



ఢిల్లీలో తన నివాసానికి వచ్చిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మను అభినందిస్తున్న ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 06, ఆగస్టు 2024



## ఇంటింటికీ రేషన్ బియ్యం పథకం రద్దు

**అమరావతి,మహానాడు:** ఇంటింటికీ రేషన్ బియ్యం పథకం రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఎండీయూ వాహనాల వల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని తెలిపారు. అయినా అన్ని ప్రాంతాల్లో ఇంటింటికీ వాహనాలు వెళ్లలేక వీధి చివరన వాహనాలు నిలవడంతో అక్కడికి వెళ్లి ప్రజలు రేషన్ తెచ్చుకుంటున్నారని, అక్కడికి వెళ్లిన ప్రజలు రేషన్ దుకాణానికి వెళ్లలేరా అనే చర్చ కూడా జరిగింది.

అంతేకాకుండా వాహనాల ద్వారా అక్రమంగా బియ్యం రవాణా కూడా జరిగిందని ప్రభుత్వం దృష్టికి నాదెండ్ల మనోహర్ తీసుకొచ్చారు. దీంతో ఇంటింటికీ పథకం రద్దు చేసి వాహనాలను, రేషన్ డీలర్లను ఎలా ఉపయోగించుకోవాలి అన్న దానిపై త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని సీఎం చంద్రబాబు అన్నారు.

## కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ మళ్ళీ వాయిదా

- బీఆర్ఎస్‌కు మళ్లీ నిరాశే

**న్యూఢిల్లీ, మహానాడు:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ మళ్ళీ వాయిదా పడింది. సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు ఎమ్మెల్సీ కవిత.. అయితే, ఆగస్టు 7న తుది వాదనలు వింటామని ట్రయల్ కోర్టు తెలిపింది. సీనియర్ అడ్వకేట్ అందుబాటులో లేకపోవడంతో కేసును మరో




రోజుకు వాయిదా వేయాలని కోరిన కవిత తరపు లాయర్ కోర్టును కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను జడ్జ్ కావేరి భవేజా వాయిదా వేశారు. కాగా.. కవితను మార్చి- 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్- 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## అమరావతిలో వెయ్యి పడకల ఆస్పత్రి నిర్మిస్తాం

- ఎస్ఆర్ఎం యూనివర్సిటీ

**విజయవాడ,మహానాడు:** అమరావతిలో వెయ్యి పడకల ఆస్పత్రి, మెడికల్, డెంటల్ కాలేజీలతో పాటు AI యూనివర్సిటీ,స్కిల్ అకాడమీ, ఇండస్ట్రియల్ రీసెర్చ్ పార్క్ ఏర్పాటుకు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ముందుకు వచ్చింది. వీటి ఏర్పాటుకు 200 ఎకరాల



స్థలం కేటాయించాలని ఎస్ఆర్ఎం ప్రభుత్వాన్ని కోరుతోంది. కాగా నీరుకొండలో 2017లో ప్రభుత్వం కేటాయించిన 100 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రస్తుతం 12వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.

## పిన్నెల్లికి మరోసారి చుక్కెదురు

**అమరావతి,మహానాడు:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి హైకోర్టులో మరోసారి చుక్కెదురైంది. పిన్నెల్లి బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు రాగా, పిటిషన్‌ను ధర్మాసనం వాయిదా వేసింది. పల్నాడు పోలీసులు నమోదు చేసిన రెండు కేసుల్లోనూ బెయిల్ ఇవ్వాలంటూ పిన్నెల్లి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై విచారణను హైకోర్టు ధర్మాసనం వచ్చే వారినికి వాయిదా వేసింది.



## ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం

- రైతులకు సాగు ఖర్చు తగ్గించి ఆదాయం పెంచాలి
- భూసార పరీక్షలను గత ప్రభుత్వం విస్మరించింది... మళ్లీ భూసార పరీక్షలు చేసి పోషకాలు అందించాలి
- పాడి, ఆక్వా రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- వ్యవసాయం రంగం సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,మహానాడు:** రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత నివ్వాలి. గతంలో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం అందించాం. 20 లక్షల హెక్టార్లకు ప్రకృతి వ్యవసాయ సాగును పెంచాలి. ఆహారపు అలవాట్లలో మార్పులు వచ్చాయి. హై ప్రొటీన్స్ కు జనం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో ఎక్కువ డిమాండ్ ఉంటోంది.

గతంలో పామాయిల్, కోకో పంటలు తీసుకొచ్చాం. ఇప్పుడు హార్టి కల్చర్ లో అధిక ఉత్పత్తులు చూస్తున్నాం. మామిడి, అరటి, డ్రాగన్ క్లస్టర్లు ఏర్పాటవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రాగన్ ఫ్రూట్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. కేంద్రం కూడా క్లస్టర్ విధానం తీసుకొస్తోంది. హార్టికల్చర్, అగ్రికల్చర్ విధానంలో మరిన్ని మార్పులు తీసుకురావాలి.

పాల డైరీలు వ్యవసాయ భూమి లేని వారికి ఆదాయం పెంచుకోవడానికి బాగా ఉపయోగపడుతుంది. నరేగా ద్వారా నిధులు కేటాయించి ఫామ్ నిర్మించుకోవడానికి ప్రోత్సాహం ఇవ్వాలి. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అదనపు ఆదాయం రావడానికి ఇలాంటి ప్రోత్సాహకాలు అందించాలి.

2014-19 మధ్య రైతులకు ఉచితంగా భూసార పరీక్షలునిర్వహించి ఉచితంగా పోషకాలు అందించాం. కానీ గత ప్రభుత్వం అన్నింటినీ మరుగున పడేసింది. చేపలకు ప్రపంచంలో ఎక్కువ డిమాండ్ ఉంది. ప్రతి ఒక్కరూ చేపలను ఆహారంలో తీసుకుంటున్నారు. మరింత ప్రమోట్ చేయాలి.

కింది స్థాయిలో చెరువులు అప్పగించి చేపల ఉత్పత్తిని పెంచడంతో పాటు ఆదాయాన్ని పెంపొందించడానికి అవకాశం ఉంది. ప్రజల ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలి. ఇన్ పుట్, బీమా, మార్కెట్ లింకింగ్ కల్పించాలి.

అడవులు అంటే పవన్ కళ్యాణ్ కు చాలా ఇష్టం. అడవుల విస్తీర్ణం పెంచాలి. కొండ ప్రాంతాల్లో ట్రెంచస్, చెక్ డ్యాములు నిర్మించాం. ఇలాంటి జాగ్రత్తలు లేకపోవడం వల్లే కేరళలో విపత్తు సంభవించింది. ట్రెంచస్, డెక్ డ్యాములు ఏర్పాటు చేస్తే పైనుండి వచ్చే నీటిని కంట్రోల్ చేయొచ్చు.

హెలికాప్టర్ల ద్వారా వితనాలు చల్లి మొక్కలు



పెంచాం. వనభోజనాలు కూడా ప్రోత్సహించాలి. పారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో మంచి అధికారులు ఉన్నారు... అడవులు పెంపకంపై దృష్టి పెట్టాలి. వనమహోత్సవం నిర్వహించి మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాం...మళ్లీ అలాంటి కార్యక్రమాలు రావాల్సి ఉంది. వ్యవసాయంలో డ్రోన్ ఎంత మేర ఉపయోగించారో చూడాలి. వ్యవసాయంలో డ్రోన్ విధానం తీసుకొస్తే ఉపాధి అవకాశాలు కూడా తీసుకురావొచ్చు. సాగుకు అయ్యే ఖర్చును తగ్గిస్తే రైతులకు నష్టాలు నివారించగలుగుతాం. అన్ని శాఖలు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి.

# వీ హబ్‌లో భారీ పెట్టుబడులు

- రూ.42 కోట్ల పెట్టుబడులకు వాల్ష్ కర్రా హెూల్డింగ్స్ ఒప్పందం
- రాబోయే అయిదేండ్లలో స్టార్టప్ లలో మరో రూ.839 కోట్ల పెట్టుబడి

**న్యూజెర్సీ,మహానాడు:** అమెరికాకు చెందిన వాల్ష్ కర్రా హెూల్డింగ్స్ తెలంగాణలో పెట్టుబడులకు సిద్ధపడింది. రాబోయే అయిదేండ్లలో వీ హబ్‌లో రూ. 42 కోట్ల (5 మిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రాబోయే ఐదేళ్లలో వీ హబ్ తో పాటు తెలంగాణలో నెలకొల్పే స్టార్టప్ లలో దాదాపు రూ. 839 కోట్ల (వంద మిలియన్ డాలర్ల) పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది.

వాల్ష్ కర్రా కంపెనీకి చెందిన ఫణి కర్రా, గ్రేగ్ వాల్ష్, వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ప్రభుత్వం మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు వీ హబ్ ను ఏర్పాటు చేసింది.

తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా వాల్ష్ కర్రా ప్రతినిధులను అభినందించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలే తెలంగాణ సామర్థ్యాన్ని చాటి చెపుతున్నారని, పారిశ్రామిక రంగంలో మహిళల అభివృద్ధి సమాజంలోని అసమా



నతలను తొలిగిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మహిళలకు సాధికారత లేకుంటే ఏ సమాజమైనా తన సామర్థ్యాన్ని సాధించలేదని అభిప్రాయ పడ్డారు.

వాల్ష్ కర్రా హెూల్డింగ్స్ కంపెనీ అమెరికా, సింగపూర్ నుంచి పని చేస్తుంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సహకారంతో పెట్టుబడిదారులు గ్రెగ్ వాల్ష్, ఫణి కర్రా దీన్ని నిర్వహిస్తున్నారు. రాబోయే శతాబ్దానికి సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించేందుకు అవసరమైన పెట్టుబడి అవకాశాలను వృద్ధి చేయాలనేది కంపెనీ సంకల్పం. కొత్త ఆవిష్కరణలు, స్థిరత్వంతో పాటు లాభదాయకమైన సంస్థలకు ఈ కంపెనీ మద్దతు ఇస్తుంది. వీటిలో పెట్టుబడులు పెట్టి కార్యకలాపాల విస్తరణతో పాటు స్థిరమైన భవిష్యత్తు నిర్మించేందుకు సహకరిస్తుంది.

వీ హబ్‌తో ఒప్పందం సందర్భంగా గ్రెగ్ వాల్ష్ మాట్లాడుతూ ఈ ఒప్పందంతో మరో అడుగు ముందుకు పడిందని అన్నారు. పెట్టుబడులతో పాటు పట్టణాలతో పాటు గ్రామీణ తెలంగాణలోనూ ప్రభుత్వంతో కలిసి వివిధ కార్యకలాపాలు చేపట్టి నమ్మకమైన భాగస్వామ్యం పంచుకుంటామని ప్రకటించారు.

ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కెరీర్ ప్రారంభించి అంతర్జాతీయ స్థాయికి చేరగలిగానని, మన దేశం, రాష్ట్రం పట్ల కృతజ్ఞతను చాటుకునే అవకాశం దొరికిందని ఫణి అన్నారు. తమ పెట్టుబడులు, తమ సంస్థ భాగస్వామ్యం తప్పకుండా సానుకూల ప్రభావం చూపుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లు రూపొందించడానికి ఈ పెట్టుబడులు ఉపయోగపడుతాయని వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల తెలిపారు.

## తెలంగాణ స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూజెర్సీ,మహానాడు:** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక 'తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ'కి ఛైర్మన్‌గా ప్రఖ్యాత పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ అధినేత పద్మభూషణ్ ఆనంద్ మహీంద్ర వ్యవహరిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.




ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఆదివారం న్యూజెర్సీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించడానికి ఆనంద్ మహీంద్ర అంగీకరించారని, కొద్ది రోజుల్లోనే వారు బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.

తెలంగాణ యువతను ప్రపంచంలోనే ఉత్తమ నైపుణ్యం కలిగినవారిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటైన తెలంగాణ స్కిల్ యూనివర్సిటీకి అంతర్జాతీయంగా పేరున్న ప్రముఖుడినే అధినేతగా నియమిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల అసెంబ్లీలోనూ ప్రకటించారు. ఆనంద్ మహీంద్రా ఇటీవల హైదరాబాద్‌లో ముఖ్యమంత్రితో సమావేశమైన సందర్భంలోనూ తెలంగాణ స్కిల్ యూనివర్సిటీపై చర్చలు జరిపారు.

రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల కేంద్రంగా అభివృద్ధి కానున్న ఫ్యూచర్ సిటీ పరిధిలో బ్యాగరికంచె వద్ద తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ భవనానికి ముఖ్యమంత్రి గతవారం శంకుస్థాపన చేశారు. యూనివర్సిటీలో 17 రకాల కోర్సుల్లో ఏటా 20వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ ఇవ్వడంతోపాటు ఆయా కంపెనీల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించే ఏర్పాటు చేశారు.

రాబోయే సంవత్సరాల్లో ఏడాదికి లక్ష మందికి శిక్షణ ఇచ్చేలా స్కిల్ వర్సిటీని విస్తరించనున్నారు. బ్యాగరి కంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ESCI) భవంతి నుంచి స్కిల్ యూనివర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి




## తిరుమలలో తెలంగాణ సిఫార్సు లేఖలు చెల్లవు

- టిటిడి ఈఓ

**తిరుపతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం కీలక విషయంపై స్పష్టత నిచ్చింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు తీసుకువచ్చే సిఫారసు లేఖలను అనుమతించబోమని టీటీడీ ఈఓ శ్యామల రావు తేల్చి చెప్పారు. టీటీడీ నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో శ్యామలరావు భక్తులు అడిగిన పలు ప్రశ్నలకు సమా ధానం ఇచ్చారు. తిరుమల దర్శనానికి సంబంధించి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించాడు.

దీనిపై స్పందించిన టీటీడీ ఈఓ శ్యామల రావు శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తున్నామని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి సిఫార్సు లేఖలు తీసుకు వస్తే అవి చెల్లుబాటు కావని తేల్చేశారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 06, ఆగస్టు 2024

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీల తిరుగుబాటు

**- టీడీపీ శిబిరంలో 60 మంది జంప్**

**- పల్లా భేటీలో ప్రత్యక్షం**

**- అమరావతి క్యాంపునకు తరలింపు**

**- బొత్సకు షాక్ ఇవ్వనున్న టీడీపీ**

**అమరావతి, మహానాడు:**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్సను ఓడించేందుకు టీడీపీ స్ట్రాటజీ ప్రారంభించింది. పల్లా శ్రీనివాస్ ఇంట్లో టీడీపీ సీనియర్‌ల కీలక సమావేశం సోమవారం జరిగింది. అయ్యన్న పాత్రుడు, సీఎం రమేష్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు హాజరై మంతనాలు జరిపారు. ప్రధానంగా అరకు, పాడేరు వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీలు, జెడ్పీటీసీలపై టీడీపీ ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.

సమావేశానికి ఏజెన్సీ కి చెందిన 60 మంది వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ, జెడ్ పీటీసీలు హాజరవడం పార్టీకి శుభపరిణామంగా టీడీపీ శ్రేణులు భావిస్తున్నారు. వారందరినీ టీడీపీ నేతలు అమరావతి లో క్యాంపు నకు తరలించనున్నట్టు సమాచారం.

ఈ క్యాంపు సుమారు 25 రోజుల పాటు ఉంటుం దని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇదిలావుండగా, ఎమ్మెల్సీ అభ్యర్థిగా పీలా గోవింద్ పేరు దాదాపు ఖరారు అయినట్టు తెలుస్తోంది. బొత్సను ఎలాగైనా ఓడించాలన్న లక్ష్యం తో టీడీపీ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు.



**3వ డివిజన్ తెదేపా నాయకులు దివంగత గుమ్మడి ఏడుకొండలు అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర.**

## 'రాజధాని' ఉద్యమ కేసు కొట్టివేత

**గుంటూరు మహానాడు:**

రాష్ట్రానికి అమరావతినే రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రైతుల పోరాటానికి మద్దతుగా నాడు వేలాది మంది విద్యార్థులు, ప్రజలు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అయితే, గత ప్రభుత్వం ఆందోళనకారులైన విద్యార్థి, యువజన, జెఏసి నాయకులపై అక్రమంగా కేసు నమోదు చేసింది. ఆ కేసును కోర్టు సోమవారం కొట్టివేసింది. గుంటూరు ఆరో అదనపు మున్సిప్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కేసును విచారించి కొట్టి వేసినట్టు తీర్పు వెలువరించారు. తీర్పుపై అడ్వకేట్ అబ్దుల్, అమరావతి జేఏసీ నాయకులు పిడికిటి మల్లికార్జునరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు, తెలుగు యువత మాజీ నాయకులు అబ్బూరి మల్లి, గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ,మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. వెంకటేశ్వరరెడ్డి, జనసేన యువజన నాయకులు డాక్టర్ సతీష్, ఆటో యూనియన్ నాయకులు ప్రతాప్ హర్షం వ్యక్తం చేశారు.



## పిల్లలకు ప్రీ స్కూల్ కిట్ల పంపిణీ

**పిడుగురాళ్ల, మహానాడు:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణం, పిల్లుట్ల రోడ్డులోని లెనిన్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ప్రి స్కూల్ కిట్లను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పంపిణీ చేశారు. కేంద్రంలో జరుగుతున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వద్ద నుండి వచ్చిన ఈ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పిల్లల ఆరోగ్యంతోపాటు తల్లుల ఆరోగ్యంపై అంగన్వాడీలు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సీడీపీఓ రుక్సానా బేగం, అంగన్వాడీ టీచర్లు, తెలుగుదేశం, జనసేన, బిజెపిల వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.



## అన్నపై పోలీసులకు ఫిర్యాదు చేసిన చెల్లి!

**తెనాలి, మహానాడు:** సోదరుడిపై ఎస్పీకి ఓ చెల్లి ఫిర్యాదు చేశారు. ఈ ఘటన గుంటూరు జిల్లా తెనాలిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, ఫిర్యాది అందించిన వివరాలివి. తెనాలికి చెందిన విజయ తన భర్తతో సింగపూర్‌లో ఉద్యోగం చేసుకునే సమయంలో తన అన్న విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 2012లో ఇంటిని కొనుగోలు చేశారు. అప్పటి నుంచి ఆ మూండంతస్తుల ఇంట్లో అద్దెకుంటూ తన అన్న 2019 వరకు అద్దె చెల్లించారని విజయ తెలిపారు. 2021లో లాక్‌డౌన్ కారణంగా సింగపూర్‌లో ఉద్యోగం కోల్పోయి అనారోగ్య సమస్యల కారణంగా సొంతింటికి రావడంతో ఖాళీ చేయాలని సోదరుడితో చెప్పామన్నారు. సొంతింట్లో ఉండేందుకు వస్తే గత ఐదు సంవత్సరాలుగా అద్దె చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితురాలు ఆరోపించారు. ఇల్లు తక్కువ ధరకు అమ్మేయాలంటూ సోదరుడు ఒత్తిడి చేస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంటి జోలికి వస్తే తన భర్తను టిప్పర్?తో ఢీకొట్టి చంపుతానని, పిల్లలపై యాసిడ్ పోస్తానని బెదిరిస్తున్నట్టు బాధితురాలు తెలిపారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితురాలు విజ్ఞప్తి చేశారు.




## బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యతపై పీఎంకు కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ నేతలు

**ఢిల్లీ, మహానాడు:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని సోమవారం ఉదయం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంపీ సిఎం రమేష్ కలిశారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై రసవత్తరమైన చర్చ జరిగింది. స్టీల్ ప్లాంట్, అనేక ఇతర సమస్యలు, రాష్ట్రం ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లపై ప్రధానమంత్రి వద్ద ప్రస్తావనకు వచ్చాయి. అలాగే గత ప్రభుత్వాల దుష్పరిపాలన వల్ల రాష్ట్రం ఏ విధంగా నష్టపోయిందో కూడా మోదీకి వివరించారు. నిర్మలా సీతారామన్ పార్లమెంటుకు సమర్పించిన బడ్జెట్‌లో ఏపీ రాష్ట్రానికి అందించిన మద్దతుకు వీరు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యావ్యవస్థ ధ్వంసమయింది

- **6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు పాఠశాలల్లో ఉండాలి**
- **అంతకన్నా తక్కువ వయస్సు ఉన్న వాళ్లు అంగన్ వాడీల్లో ఉండాలి.**
- **విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**అమరావతి,మహానాడు:**

నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. డ్రాప్ అవుట్ సంఖ్య జీరోకు చేరాలి. జీఈఆర్ పెరగాలన్నది లక్ష్యం.బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి.కిట్ల పంపిణీలో 2, 3 నెలల ఆలస్యం అయింది. సకాలంలో పంపిణీ చేయడంలో విఫలమైన సంబంధిత ఏజెన్సీని పక్కనబెట్టాలి.

ఉన్నత విద్యాశాఖలో ఏపీఏఏఆర్(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) చేస్తే మన రెగ్యులర్ అకాడమిక్ స్కిల్స్ పై ఒక ఐడియా వస్తుంది స్థానిక, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగు పరచాలి.

రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్, టెక్నికల్, యూనివర్సిటీలు, హయ్యన్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్, ఎలిమెంటరీ తదితర విద్యా సంస్థలు ఉన్నాయి. వీటిని భావితరాల భవిష్యత్ కేంద్రాలుగా (ఫ్యూచరిస్టిక్ ఎడ్యుకేషన్ సెంటర్స్ గా) తయారుచేయాలి.

కాలానికనుగుణణంగా కరికులమ్ మార్పు చెందాలి.ఏపీ విద్యా వ్యవస్థ బెస్ట్ అనేలా విధానాలు ఉండాలి. అధికారులు ఎప్పటికప్పుడు లక్ష్యాలు నిర్దేశించుకొని సాధనకు కృషి చేయాలి. 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు పాఠశాలల్లో ఉండాలి. అంతకన్నా తక్కువ వయస్సు ఉన్న వాళ్లు అంగన్ వాడీల్లో ఉండాలి. ప్రస్తుతం పాఠశాలల్లో విజ్ఞాన విహార యాత్రలు లేవు. క్రీడలు లేవు.

విద్యావ్యవస్థ ధ్వంసం అయింది. మళ్లీ విజ్ఞాన విహార యాత్రలు, క్రీడలు పాఠశాలల్లో ప్రవేశపెట్టాలి. ఒత్తిడిలేని విద్యను అభ్యసించాలి. ఆనందంగా పిల్లలు చదువుకోగలగాలి.గతంలో మా హయాంలో ఆన్ లైన్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టాం. ఇంటరాక్టివ్ విద్యా విధానం తీసుకొచ్చాం. అయినప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న ఉత్తమ విద్యా విధానాలు అవలంభించాలి.

ఆడియో, వీడియో, ఫీల్డ్ ఎడ్యుకేషన్ విధానం ఎలా ప్రవేశపెట్టాలి అన్న అంశం ఆలోచించాలి.విద్యార్థుల్లో స్కిల్స్ మరింత మెరుగుపరచాలి. 20 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పాం.

వర్క్ స్టేషన్ లు క్రియేట్ చేయాలి. ఈ తరహా ఇన్నోవేటివ్ స్కీమ్ లు తీసుకురావాలి. తద్వారా 5-10 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. స్కిల్స్ మెరుగుపరుచుకుంటే అదనపు ఇన్సెంటివ్ లు ఇస్తాం. దేశంలో ఈ తరహా ఎవరూ స్ట్రక్చర్ చేయలేదు.

వర్చువల్ వర్కింగ్‌కి పాలసీ తయారుచేయాలి. 100 మందిని పిలిచి ముందు వర్క్ షాప్ పెడదాం. అందరూ



యాక్సెప్ట్ చేసిన తర్వాత పాలసీ తయారుచేద్దాం. ఆంధ్రప్రదేశ్ ను వర్చువల్ వర్కింగ్ హబ్‌గా మారుద్దాం. తద్వారా నైపుణ్యాలను మెరుగు పరుచుదాం.

ఒకప్పుడు మన వాళ్లు అమెరికాకు వెళ్లి పని చేయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు అమెరికా వాళ్లు వచ్చి మన దగ్గర కంపెనీ పెట్టే పరిస్థితి రావాలి. విద్యార్థుల మెరుగైన భవిష్యత్ కు బాటలు వేద్దాం.

గ్రామ సచివాలయం ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల వివరాలు వెలికితీయాలి. ఎంత మంది వర్క్ చేస్తున్నారన్న వివరాలు సేకరించాలి. ఎంప్లాయిమెంట్ అనేది అన్ని ప్రాంతాలకు విస్తరించాలి. డిజిటల్ కరెన్సీ వచ్చిన సమయంలో యూపీఐ, క్యూఆర్ కోడ్ తెచ్చాం. ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్డీసీ) ప్లాట్ ఫామ్ అనేది యూపీఐ మాదిరి ప్లాట్ ఫామ్ వస్తే ఒకే వేదిక పైకి ఉత్పత్తిదారులు, వినియోగదారులు తీసుకొస్తాం. మిగిలిన వారిని కూడా ఒకే వేదిక పైకి తీసుకురాగలిగితే ఏం కావాలన్నా ఆన్ లైన్ లో కొనగలుగుతాం.

అదే విధంగా ఉత్పత్తి చేసిన వస్తువును అమ్ముకునే వీలు కలుగుతుంది. ఉదాహరణకు అగ్రి కల్చర్ ప్రొడక్ట్స్, హ్యాండీక్రాఫ్ట్ తదితరవస్తువులను అంతర్జాతీయ స్థాయిలో అమ్ముకునే అవకాశం ఉంది. ఇదే భవిష్యత్తు కాబోతుంది. దీనిపై కసరత్తు చేయాల్సిన అవసరం ఉంది.

# గత ఐదేళ్ళలో వ్యవస్థలు నిర్వీర్యం!

**బలోపేతం చేసే దిశగా కూటమి పాలన**

**అష్టకష్టాలు పడి ప్రభుత్వాన్ని స్థాపించాం**

**ప్రజల నమ్మకానికి న్యాయం చేస్తాం**

**రాష్ట్ర ప్రగతి కోసం సమష్టిగా పని చేద్దాం**

**సీఎం చంద్రబాబు అనుభవం, పాలన దక్షతతో రాష్ట్రానికి పూర్వ వైభవం**

**కలెక్టర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

**అమరావతి, మహానాడు:**

గత ఐదేళ్ళ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రజా పాలన స్తంభించిపోయింది... బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆటబొమ్మలుగా మార్చింది... అత్యుత్తమ పాలనలో ఒకప్పుడు మోడల్ గా ఉన్న రాష్ట్రం... గత ఐదేళ్ల పాలనలో ఎంత దారుణంగా దిగజారిపోయిందో చూశామని ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ అన్నారు. సచివాలయంలో సోమవారం ఉదయం కలెక్టర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. 'బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆటబొమ్మలుగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తమ్మీద ఎన్నో అవమానాలు, కష్టాలు తట్టుకొని ప్రజల కోసం నిలబడ్డామన్నారు. ఇంకా... ఆయన మాట్లాడుతూ.. '164 శాసనసభ స్థానాలు... 21 లోక్ సభ స్థానాలు... 93 శాతం స్ట్రయికింగ్ రేట్ తో ఎన్డీఏ కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మన రాష్ట్రంలో పనిచేయడానికి పోటీ పడేవారని, మళ్లీ అలాంటి పరిస్థితి తీసుకొద్దామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, పాలన దక్షతతో రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకొద్దామని పిలుపునిచ్చారు. "వ్యవస్థలను బలోపేతం చేయాలని రాజకీయాల్లోకి వచ్చాం. మేము ఈసారి అధికారంలోకి రాకపోయినా ప్రజాస్వామ్యంలో నిలబడి వ్యవస్థను బలోపేతం అయ్యేలా చేసేవాళ్లం. దేవుడి దయవల్ల అధికారంలోకి వచ్చాం. మాది మంచి ప్రభుత్వం.. జవాబుదారీతనం ఉన్న ప్రభుత్వమని పేర్కొన్నారు.

**పంచాయతీల బలోపేతం దిశగా అడుగులు**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రక్షిత మంచినీటి సరఫరా, అటవీశాఖ, శాస్త్ర, సాంకేతిక శాఖలను



తీసుకున్నాను. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి రిజల్యూషన్ చేస్తున్నాం. తద్వారా పంచాయతీలను బలోపేతం చేస్తాం. గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలు చేస్తున్నాం. పిఠాపురం నియోజకవర్గంలో లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ను పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. జలజీవన్ మిషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 5.4 కోట్ల గృహాలకు తాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కొత్త రోడ్లు, ఉన్న రోడ్లు మరమ్మతు చేయడం మా ప్రభుత్వ లక్ష్యం.

**4721 కిలోమీటర్ల రోడ్లను మరమ్మతు**

ఈ ఆర్థిక సంవత్సరంలో 4721 కిలోమీటర్ల రోడ్లను మరమ్మతు చేయాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 29.23 శాతం 37,400 చదరపు కిలోమీటర్ల నోటీఫై చేసిన అడవులు ఉన్నాయి. నోటిఫై చేసిన అటవీ పరిధికి అదనంగా 10,221 చదరపు కిలోమీటర్ల గ్రీన్ కారిడార్ ఉంది. చెరువు తీరాలు, ఇనిస్టిట్యూషన్ ల్యాండ్స్, పంచాయతీ ల్యాండ్స్ లో కూడా అటవీకరణను ప్రోత్సహించాల్సి ఉంది. గుంటూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అటవీ పరిధి తక్కువగా ఉంది. ఇక్కడ అడవులు పెంచేందుకు కృషి చేయాల్సి ఉంది.

**అందరి సహకారంతో 'వికసిత ఆంధ్రప్రదేశ్'**

'రాజ్యాంగం ఎంత గొప్పగా ఉన్నా.. దాన్ని అమలు పరిచేవారు సరిగా లేకపోతే ఆ వ్యవస్థ పని చేయదు. బలహీనమైన రాజ్యాంగం ఉన్నా ప్రజల కోసం పని చేసేవారు ఉంటే ఆ వ్యవస్థ కచ్చితంగా పనిచేస్తుందని డాక్టర్ అంబేద్కర్ చెప్పారు. గత ప్రభుత్వంలో వ్యవస్థలను ఎలా చిద్రం చేశారో మనం చూశాం. పాలన అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబు, నేర్చుకోవాలనుకునే తపన ఉన్న నాలాంటి వ్యక్తి, పాలన అనుభవం ఉన్న మంత్రి వర్గ సహచరులు కలిసి వ్యవస్థలను ముందుకు తీసుకువెళతాం. చంద్రబాబు నాయుడు విజన్‌ను తాము ముందుకు తీసుకువెళతాం. విభజన ముందు 20 ఏళ్ల పాటు అవమానాలు.. ఇబ్బందులుపడ్డాం.

**బోర్డర్ దాటాలంటే అనుమతి కావాలి...**

రాష్ట్ర విభజన నాటి నుంచి ఇప్పటి వరకు మనం నలుగుతూనే ఉన్నాం. గత ప్రభుత్వంలో బోర్డర్ దాటి రాష్ట్రంలోకి రావడానికి కూడా అనుమతించని పరిస్థితి. అన్నింటినీ దాటుకుని ముందుకు వచ్చాం. పరిపాలనలో ఒక అడుగు ముందుకు పడాలి తప్ప వెనక్కి వెళ్ల కూడదు. రాష్ట్ర అభివృద్ధికి మేం కట్టుబడి ఉన్నాం. 2047లో భారత్ సూపర్ పవర్ కావాలన్నా, వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం పూర్తి కావాలన్నా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సహకారం అవసరం'.

# పేటలో పరిశుభ్రతకు పెద్దపీట : ఎమ్మెల్యే అరవింద బాబు

**నరసరావుపేట, మహానాడు:**

ఐదేళ్ల పాటు పడకేసిన పారిశుద్ధ్యంపై నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు యుద్ధం ప్రకటించారు. పొద్దున్న లేచినప్పటి నుండి నిద్రపోయే ముందు వరకు ప్రజల్లోనే ఉంటూ సమస్య అనే మాట లేకుండా చేసేందుకు తపిస్తున్నారు. స్వయంగా ఫాగింగ్ యంత్రాన్ని భుజాన వేసుకుని తిరుగుతున్నారు. కాలువల్లో పిచ్చి మొక్కలు తొలగింపజేశారు. డీవార్మింగ్ స్ప్రే చేశారు. వర్షంలోనూ 8, 11, 21, 29,30 వార్డుల్లో తిరుగుతూ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఐదేళ్లుగా జగన్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రజల అవస్థల్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. కాలువల్లో చెత్త తొలగించకుండా, డీ సిల్టింగ్ చేయకపోవడంతో మురుగు నీరు రోడ్ల పైకి చేరి రోగాలు వ్యాపించాయని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు గతంలో దోమల పై దండయాత్ర అంటే నవ్వుకున్న జగన్ రెడ్డి..ఇప్పుడు రాష్ట్రంలో వ్యాపిస్తున్న వ్యాధులకు కారణం ఎవరో ఆలోచించాలన్నారు. నాడు చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నేడు కూడా వ్యాధుల పై పోరాటానికి శ్రీకారం చుట్టానన్నారు. త్వరలోనే రోగ రహిత నియోజకవర్గంగా నరసరావుపేట నియోజకవర్గాన్ని తీర్చి దిద్దుతానని అరవిందబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషన్, పారిశుద్ధ్య కార్మికులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



9

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 06, ఆగస్టు 2024

## హైదరాబాద్‌లో 'విశ్వంభర' క్లైమాక్స్ షూటింగ్

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ సోషియో-ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' సంక్రాంతి రిలీజ్ కి సిద్ధంగా ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సహా ప్రొడక్షన్ పనులు జరుగుతున్న ఈ సినిమా షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చిత్రీకరణ జరుపుకుంటున్న 'విశ్వంభర' క్లైమాక్స్‌కు చేరుకుంది. ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజువల్ వండర్ గా వుండబోతోంది. వశిష్ట క్రియేటివ్ అప్రోచ్ తో ఫాంటసీ ఎలిమెంట్స్ ని విజువల్ గా మహాఅద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు. ఈ ఇంటెన్స్ క్లైమాక్స్ కి ఇండియన్ టాప్ యాక్షన్ కొరియోగ్రాఫర్ అన్ల్ అరసు యాక్షన్ డిజైన్ చేస్తున్నారు. తన అద్భుతమైన యాక్షన్ కొరియోగ్రతో క్లైమాక్స్ అవుట్ స్టాండింగ్ గా వుండబోతోంది. క్లైమాక్స్ ప్రేక్షకుల అంచనాలను మించి వుంటుంది. క్లైమాక్స్ సీక్వెన్స్ స్కేల్, స్కోప్ చాలా గ్రాండ్‌గా వుంటాయి, ఇందులో మ్యాసీవ్ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్‌లతో మూవీ ఫాంటసీ నెక్స్ట్ లెవల్ వుండబోతున్నాయి. ఈ క్లైమాక్స్ షోడౌన్‌లో చిరంజీవి చరిష్మాటిక్ ప్రజెన్స్ తో విశ్వంభర మునుపెన్నడూ లేని ఎక్స్ పీరియన్స్ ని అందించడానికి సిద్ధంగా వుంది. ఫైనల్ యాక్ట్ మూవీలో హైలైట్, గ్రాండియర్‌గా ఉండ బోతోంది. విశ్వంభర జనవరి 10, 2025న విడుదల కానుంది.





## 'కన్నప్ప'లో దేవరాజ్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం ఒక అప్డేట్ వస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో నటించిన ఆర్టిస్టులందరి లుక్‌ను ఒక్కొక్కటిగా రివీల్ చేస్తూ అంచనాలు పెంచేస్తున్నారు. ఇప్పటికే కన్నప్పగా విష్ణు మంచు లుక్ అందరినీ ఆకట్టుకుంది. నాథనాధుడిగా శరత్ కుమార్, చెంచు తెగ నాయకురాలిగా పన్నాగా పాత్రలో మధుబాల లుక్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ప్రస్తుతం దేవరాజ్ పాత్రకు సంబంధించిన లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప చిత్రంలో దిగ్గజ నటులున్నారన్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌లో డా.మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం, మధుబాల వంటి వారు నటిస్తున్నారు. ఇప్పటికే కన్నప్ప వరల్డ్‌ని పరిచయం చేసి జనాల్లో హైప్ పెంచేశారు. ఇక ఇలా ప్రతీ సోమవారం ఒక అప్డేట్ ఇస్తూ ఆడియెన్స్‌లో మరింత ఆసక్తిని పెంచేస్తున్నారు. తాజాగా దేవరాజ్ పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో దేవరాజ్ ఎరుకల తెగకు నాయకుడిగా కనిపించనున్నారు. ఎరుకల తెగ నాయకుడైన 'ముండడు' అనే పాత్రలో దేవరాజ్ అద్భుతమైన లుక్‌లో కనిపించనున్నారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. "కన్నప్ప" విజువల్ వండర్‌గా ఇండియన్ స్క్రీన్ మీద ఆకట్టుకోబోతోంది. ధైర్యవంతుడైన యోధుడు శివుని భక్తుడైన కన్నప్ప కథను గ్రాండియర్‌గా నిర్మిస్తున్నారు.

## 'సర్దార్ 2' లో ఆషికా రంగనాథ్

హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటీవలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో స్టార్ట్ అయ్యింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్ ఫిమేల్ లీడ్ గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. తాజాగా మేకర్స్ మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. 'సర్దార్ 2' లో డాజ్లింగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ మరో ఫిమేల్ లీడ్ గా కనిపించనున్నారు. ఆషికా రంగనాథ్ కు బర్త్ డే విషెస్ అందించిన మేకర్స్ ప్రాజెక్ట్ లోకి స్వాగతం పలికారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. AP పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.





## పతాక సన్నివేశాల చిత్రీకరణలో పుష్ప-2

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పుష్ప-2'. ది రూల్ బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు.

డిసెంబరు 6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్ అందరిలోనూ అంచనాలు పెంచేస్తున్నాయి. టీజర్‌తో పాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్య స్పందన వచ్చింది. దేవిశ్రీప్రసాద్ అత్యద్భుతమైన సంగీతానికి, చంద్రబోస్ సాహిత్యానికి.. ఆ పాటల్లో హీరో స్టెప్స్‌కి అందరూ ఫిదా అవుతున్నారు. రోజురోజు కు అంచనాలు పెంచుకుంటున్న ఈ చిత్రం గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ ఆర్‌ఎఫ్‌సీలో భారీ వ్యయంతో వేసిన సెట్‌లో చాలా లావిష్‌గా జరుగుతుంది. ప్రస్తుతం పతాక సన్నివేశాలు అత్యంత అద్భుతంగా చిత్రీకరించే పనిలో వున్నారు.

హీరోతో పాటు సినిమాలోని కీలక నటులు పాల్గొంటు న్నారు. సినిమాకు ఈ సన్నివేశాలు ఎంతో హైలైట్‌గా వుండ బోతున్నాయని అంటున్నారు. అంతేకాదు రేపు థియేటర్‌లో ఈ పతాక సన్నివేశాలు గూజ్ బంప్స్ వచ్చే విధంగా వుంటాయని అంటున్నారు.




## 'డబుల్ ఇస్మార్ట్' డబుల్ మాస్ మ్యాడ్‌నెస్

ఉస్తాద్ రామ్ పోతినేని, డైనమిక్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్ లో అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్- థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ అవ్వడంతో మెంటల్ మాస్ మ్యాడ్‌నెస్ థ్రిల్లింగ్ డోస్ నెక్స్ట్ లెవల్ కి చేరుకుంది. డబుల్ ఇస్మార్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వైజాగ్ లో చాలా గ్రాండ్ గా జరిగింది.

ట్రైలర్ డబుల్ ఇస్మార్ట్ స్టోరీ లైన్ లోని ఒక గ్రిప్పింగ్ గ్లింప్స్ ని అందిస్తుంది. ఎక్సయిటింగ్, హై స్టేక్స్ తో కూడిన ప్లాట్‌ను రివిల్ చేస్తుంది. బిగ్ బుల్ సంజయ్ దత్ అమరత్వం కోసం ఓ సెన్సేషనల్ ఎక్సురిమెంట్ చేస్తాడు. డబుల్ ఇస్మార్ట్ బాడీలోకి తన బ్రెయిన్ ని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం అతని ప్లాన్. ఇది రెండు బిగ్ డైనమోల మధ్య ఇంటెన్స్ వార్ కి స్టేజ్ ని సెట్ చేస్తోంది.

ట్రైలర్ అన్ని కమర్షియల్ హంగులతో ఆదరగొట్టింది. లవ్ ట్రాక్ యూత్‌ఫుల్ అయితే, మదర్ సెంటిమెంట్ మరో కీ ఎలిమెంట్. అలాగే మూవీలో పూరి ట్రేడ్‌మార్క్ మాస్, యాక్షన్ అంశాలు ఉన్నాయి. వన్‌లైనర్లు బుల్లెట్‌లా పేలాయి. పూరి టేకింగ్ చాలా స్టైలిష్‌గా వుంది. సినిమా విజువల్‌గా అద్భుతంగా వుంది. శివలింగం వద్ద క్లైమాక్స్ ఎపిసోడ్ మైండ్ బ్లోయింగ్ గా వుంది. రామ్ డబుల్ ఇస్మార్ట్ పాత్రలో అద్భుతంగా కనిపించారు. తన పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్‌తో డబుల్ ఎనర్జీని తెచ్చారు. సంజయ్ దత్ బిగ్ బుల్‌గా టెర్రిఫిక్ గా వున్నారు. కావ్య థాపర్ సూపర్-హాట్‌గా కనిపించింది. రామ్‌తో అద్భుతమైన కెమిస్ట్రీని పంచుకుంది.

## సంపత్‌నంది 'సింబా' అందరినీ మెప్పిస్తుంది



అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపత్ నంది, దాసరి రాజేందర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అందించిన ఈ కథకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని ఆగస్ట్ 9న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో శనివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్, ఎమ్మెల్యే విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. సంపత్ నంది మాట్లాడుతూ.. 'ఈ మూవీ మొదలవ్వడానికి కారణం ఉదయభాను. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఉదయభాను నన్ను ఛాలెంజ్ చేసింది. ఆ తరువాత సంతోష్ గారు, కేసీఆర్ గారు తలపెట్టిన హరితహారం గురించి తెలుసుకున్నా. అలాంటి టైంలోనే ఈ కథ విన్నా. అందరికీ కనువిప్పు కలిగేలా, ఎంటర్టైన్ చేసేలా, మంచి సందేశం ఇచ్చేలా ఉంటుంది. నేను మా నిర్మాత రాజేందర్ రెడ్డికి మంచి మాస్ కమర్షియల్ కథలు చెప్పా.. లాభాలు వస్తాయని చెప్పా. కానీ మా నిర్మాత మాత్రం సింబా కథను ఎంచుకున్నారు. సమాజానికి మంచి చేయాలనే, ఏదైనా తిరిగి ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ చిత్రం చేశారు. అలాంటి మంచి వ్యక్తి కోసం ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. సినిమా నిర్మాణంలో సాయం చేసిన పూర్ణ, రాఘవ గారికి థాంక్స్. సైంటిఫిక్‌గా హెల్ప్ చేసిన కిషోర్ గారికి, స్క్రిప్ట్ ఐడియా ఇచ్చిన విజయ్ గారికి థాంక్స్. ఈ చిత్రం ఆగస్ట్ 9న రాబోతోంది. ఏ ఒక్కర్నీ నిరాశపర్చదు. అందరినీ మెప్పిస్తుంది. ఈ సినిమాను చూస్తే వందకు వంద మార్కులు వేస్తారు' అని అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144